# కరీంనగర్ వార్త

గురువారం 18, ఆగష్టు 2022 | 16 పేజీలు




## వ్యాసరచన లో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ



2లో...

# అమాయాకత్వమే ఆసరా

- పెరుగుతున్న సైబర్ నేరాలు
- సెల్‌ఫోన్లకు నకిలీ లింకులు పంపి మోసాలు
- జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో బాధితులు
- ఆధార్, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దంటున్న అధికారులు
- క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న మోసపోతున్న ప్రజలు



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** రోజురోజుకూ సాంకేతికత పెరుగుతుంది. సైబర్ నేరాలు సైతం అదేస్థాయిలో అధికమవుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల వినియోగం విరివిగా అందుబాటులోకి రావడంతో నిత్యం ఏదో ఒక యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం అలవాటుగా మారింది. ప్రజల అమాయకత్వం, అత్యాశను ఆసరాగా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్లు రోజుకోరకంగా దోచుకుంటున్నారు. బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి ఏటిఎం కార్డుల నెంబర్లు, ఇతర వివరాలు అడుగుతున్నారు. మీకు పర్సనల్ లోన్ అప్రూవ్ అయ్యింది. కొన్ని వివరాలు చెబితే రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు మీ ఖాతాలో జమ అవుతాయని నమ్మబలుకుతున్నారు. 2వ పేజీలో...



# 21న పకడ్బందీగా హరితహారం నిర్వహణ

2 లో..

### వీసిలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమీక్ష

### జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నెల 21న కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.వి కర్ణన్ ఆదేశించారు.

# రక్తదాతలు ప్రాణదాలతో సమానం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ



16వ పేజీలో...

# బైపాస్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** వెంకటపూర్ రగుడు బైపాస్ నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రహదారులు, భవనాల శాఖ ఇంజనీర్‌లను అదేశించారు.



2 లో..

# అమయాకత్వమే ఆసరా

మొదటి పేజీ తరువాయి

లేదంటే లాటరీలో మీరు బహుమతులు గెలుచుకున్నారని, బహుమతులకు ఎంపికయ్యారని మాయచేసి బ్యాంకు ఖాతాలలో నగదును ఖాళీ చేస్తున్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ తదితర సామాజిక మాద్యమాల్లో చురుకుగా ఉన్నవారిని తేలికగా ప్రలోభపెడుతున్నారు. వీరి వలలో పడిన వారు ఆర్థికంగా నష్టపోయి మానసికంగా కుంగిపోతున్నారు.

**నకిలీ మెసేజ్‌లతో డబ్బులు నొక్కేస్తున్న వైనం:** ఇటీవల కాలంలో సెల్‌ఫోన్ నెంబర్‌కు ఆధార్‌తో పాటు బ్యాంకు ఖాతాలు, భూముల వివరాలు, ఉద్యోగ సమాచారం వంటివాటిని అనుసంధానం చేస్తూ లావాదేవీలు చేస్తున్నారు. దీంతో నేరగాళ్ల పని సులువవుతోంది. ఏదో రకంగా ఫోన్ నెంబర్‌ను సేకరించి దానికి ఉన్న యూపిఐ ఐడిని తెలుసుకోవడానికి అనేక రకాల లింక్‌లను సృష్టిస్తున్నారు. అమాయకంగా నొక్కితే ఖాతాలోని డబ్బు సులువుగా నొక్కేస్తున్నారు సైబర్ కేటుగాళ్లు.. వారు తయారు చేసిన ప్రోగ్రామింగ్ యాప్ నుంచి బ్యాంకు ఖాతా నిలిచిపోయిందని గూగుల్‌పే, ఫోన్‌పే ఇకపై వాడలేరని లేదంటే పర్సనల్ లోన్ మీ నెంబర్‌కు అప్రూవల్ అయ్యిందని, కంపెనీ డీలర్‌షిప్ కల్పిస్తామని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇలా పలు సంధర్భాల్లో యాప్‌లను పరిశీలిస్తున్న వారిని ఎంచుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారు. సెల్‌ఫోన్‌లకు వచ్చిన మెసేజ్‌లు నకిలీవో, ఒర్జినల్‌లో తెలియక ప్రజలు కంగారులో సదరు మెసేజ్ లింకును నొక్కగానే వారి ఖాతాలో నుంచి డబ్బులు కాజేస్తున్నారు.

**వందల్లో బాధితులు:** సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి మోసపోయిన బాధితులు జిల్లాలో చాలా మంది ఉన్నారు. ఈ రెండు మూడు నెలల్లోనే వందల సంఖ్యలో అమాయక ప్రజలు మోసపోయారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలో టెక్నాలజీ తెలిసినప్పటికీ సెల్‌ఫోన్‌లో జరిగే మోసాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న వారు సైతం సైబర్ బురిడికి గురవుతున్నారు. కేవలం తమ ఇబ్బందులను గట్టెక్కేందుకు సైబర్ నేరగాళ్లు విసురుతున్న వలలో చిక్కి డబ్బులను పోగొట్టుకుని మానసికంగా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలో నెలల వ్యవధిలోనే అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల గాలానికి చిక్కి లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న వారున్నారు..ఈ క్రమంలో పోలీస్ యంత్రాంగం సైబర్ మోసాలపై అవగాహనతో పాటు అప్రమత్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలతో పాటు యువతకు అవగాహన కల్పిస్తున్నారు. ఆధార్, బ్యాంకు వివరాలు ఎవరికీ చెప్పవద్దని సూచిస్తున్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించేలా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు.



**నకిలీ మెసేజ్‌లతో మోసపోవద్దు:**
**తాండ్ర కరుణాకర్ రావు,**
**కరీంనగర్ రూరల్ ఏసిపి**

సెల్‌ఫోన్లకు వచ్చే నకిలీ మెసేజ్‌లు, లింకులు చూసి మోసపోతున్నారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. ఈ విషయమై ప్రజలను, యువతను, కాలేజీ స్టూడెంట్లను అప్రమత్తం చేస్తున్నాం.. అవగాహన కల్పిస్తున్నాం.. అపరిచిత వ్యక్తులకు ఆధార్, బ్యాంకు, వ్యక్తిగత, ఓటిపిల వివరాలను చెప్పవద్దు.

# 21న పకడ్బందీగా హరితహారం నిర్వహణ

మొదటి పేజీ తరువాయి

బుధవారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ఎల్ఎండి కాలనీతో పాటు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో ఈ నెల 21వ తేదీలోగా 5 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అందుకు గాను ముందుగానే జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లుగా మంత్రికి తెలిపారు. అంతకుముందు రాష్ట్ర దేవదాయ, పర్యావరణ, అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అటవీశాఖ స్పెషల్ సీఎస్ శాంతకుమారితో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. 8వ విడత హరితహారం కార్యక్రమం కింద జిల్లాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వజ్రోత్సవాలలో భాగంగా ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. అటవీశాఖ సిఎస్ శాంతకుమారి



మాట్లాడుతూ ఆగస్టు 21న అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆమె సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలతరెడ్డి, మున్సిపల్ కమిషన్ సేవా ఇస్లావత్, జిల్లా సంక్షేమాధికారి పద్మావతి, డిపివో వీరబుచ్చయ్య, డిఎం ఇండస్ట్రీస్ నవీన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఎంజీఎంలో రక్తదాన శిబిరం

**- ప్రారంభించిన మంత్రి, జిల్లా కలెక్టర్, నగర మేయర్**

**- యువతలో జాతీయత భావం పెంపొందాలి**

**పోచమ్మమైదానం, ఆగష్టు 17, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం వరంగల్ జిల్లా ఎంజీఎం ఆస్పత్రిలోని అకాడమిక్ హాల్‌లో పెద్ద ఎత్తున రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిధులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, మహానగర పాలక మేయర్ గుండు సుధారాణి కలిసి రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు పెద్ద ఎత్తున విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని జాతీయ భావం ఉట్టిపడేలా, దేశభక్తిని చాటే విధంగా రక్తదాన శిభిరంలో భారీగా పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే భారత దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా దేశ పురోగతిలో ప్రజలు భాగస్వాములు కావాలని ముఖ్యంగా దేశభక్తితో స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమాల్లో యువత ముందుండాలని వారు పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిభిరంలో సుమారు 75 మందికిపైగా రక్తదాతలు ఉచితంగా రక్తదానం చేశారని జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీ కోట శ్రీవాత్సవ కోట, శ్రీవాస్తవ, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పోరేటర్లు ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్, సురేష్ [illegible]ర్ జోషి, బస్వరాజు కుమారస్వామి, బస్వరాజు శిరీష శ్రీమాన్, మాజీ కార్పోరేటర్ యెలుగం శ్రీనివాస్, వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ, ఎంజీఎం సూపరింటెండ్ డాక్టర్ వి. చంద్రశేఖర్, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, బ్లడ్ బ్యాంక్ మోటీవేటర్ కళ్యాణి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఫిజిథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ పాలకుర్తి సదానందం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎంజీఎం ఉద్యోగులు, టీఎన్‌జీఓస్ జిల్లా అద్యక్షులు గజ్జెల రామ్ కిషన్, కోల రాజేష్ కుమార్ గౌడ్, వేణుగోపాల్, వివిధ ప్రభుత్వాల శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వ్యాసరచన లో శ్రీచైతన్య విద్యార్థి ప్రతిభ

మొదటి పేజీ తరువాయి



**తిమ్మాపూర్, భ్రాతవార్త:** భారత 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ లో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా యూత్, మూనివర్సిటీ కళాశాలలో 18నుండి 30సంవత్సరాల లోపు విద్యార్థులకు ఇండియన్ ఇండిపెండెన్సీ మై విజన్ అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో మండలంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఈసీ చదువుతున్న సాయివర్శ వ్యాసరచనలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో బెస్ట్ అవార్డు ను తెలంగాణ గవర్నర్ తమిలిసై సౌందరరాజన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు శ్రీచైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని చైర్మన్ రమేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వర్లు, హెచ్‌ఓడి రమేష్ తదితరులు అభినందించారు.

## రెండవ బైపాస్ నిర్మాణ పనులను
# త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



మొదటి పేజీ తరువాయి

బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో రహదారుల భవనాల శాఖ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బైపస్ పనులు నవంబర్ లోగా పనులను పూర్తి చేయాలని అన్నారు. చందుర్తి మోత్కురావుపేట రెండు వరసల రోడ్డు మొత్తం 10కిలో మిటర్లకు 6.5 కిలో మిటర్లు పూర్తి అయిందన్నారు. మిగత పనులను త్వరిగతిన చేపట్టాలని అన్నారు. జిల్లెళ్ల ముస్తాబాద్ మద్య 11 కిలోమిటర్లలో ఇప్పటికి 8 కిలోమిటర్లు రోడ్డు నిర్మాణం పూర్తి కాగా మిగత 3కిలో మిటర్లు ఆటవిశాఖ అనుమతులు త్వరగా వచ్చేల చూడాలని రెవెన్యూ, ఆటవీ శాఖ అధికారులకు కలెక్టర్ అదేశించారు. వేములవాడ పట్టణంలో మూలవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులు చేపడుతున్న ప్రస్తుత ఏజెన్సి నుండి తప్పించి కొత్త ఏజన్సి త్వరతగతిన పనులు పూర్తి అయ్యేల చూడాలన్నారు. సిరిసిల్ల కొత్త చెరువు ప్రధాన రోడ్డుపై నిర్మిస్తున్న కల్వర్టు పనులను పక్షం రోజుల్లో పూర్తి చేయాలని లేదంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అర్‌అండ్ బి ఇంజనీర్లను హెచ్చరించారు. జిల్లాకు సంబంధించి చీప్ ఇంజనీర్ వద్ద ప్రతి పాదనలను త్వరతగతిన ఆమోదం వచ్చేల ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇంజనీర్లకు సూచించారు. అగ్రిమెంటు దశలో ఉన్న పనులకు సంబంధించి వెంటనే అగ్రిమెంటు పూర్తి చేసుకుని వెంటనే పనులను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న అన్ని పనులను అగ్రిమెంట్ ప్రకారం వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో అర్‌అండ్‌బి ఈఈ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్

*ధర్మపురి, ప్రభాతవార్త :*

అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని అలాగే అనర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. ధర్మపురి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో సివిల్ సప్లయ్ మంత్రిగా శ్రీధర్‌బాబు హయాంలో నియోజకవర్గంలోని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించారని,



ప్రస్తుతం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన స్వంత నియోజకవర్గంలో వందశాతం పెన్షన్లు అర్హులైన వారికి ఎందుకు ఇవ్వలేక పోతున్నారని ప్రశ్నించారు. ధర్మపురి మున్సిపాలిటీ చైర్ పర్సన్‌కు పెన్షన్ మంజూరైనట్లు జాబితాలో తన పేరు ఉందని, దీన్నిబట్టి పెన్షన్ మంజూరు విష యంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని విమ ర్శించారు. మున్సిపాలిటీ నుండి జాబితా పంపించే సమయంలో కమిషనర్‌కి, జిల్లా కలెక్టర్‌కు ఇట్టి విషయం తెలియదా అని ప్రశ్నించారు. ధర్మపురిలో పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కేవలం 20 శాతం మంది మాత్రమే మంజూరయ్యాయని దాంతో అర్హులైన వారందరూ పెన్షన్‌కు నోచుకోరని పేర్కొన్నారు. ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రిలో వరద బాధితులకు రూ.10 వేల చొప్పున అందిస్తామని హామీ ఇవ్వగా ధర్మపురిలో మాత్రం ఇల్లు కూలిపోయిన వారికి కేవలం 5200 చొప్పున మాత్రమే పంపిణీ చేసి జారుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు కస్తూరిశ్రీనివాస్, కుంట సుధాకర్, సింహరాజు ప్రసాద్, చిలుముల లక్ష్మణ్, దరిగె రమేష్, సుము పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిదిగా కనుమల్ల రాజశేఖర్

*చొప్పదండి ప్రభాతవార్త:*



చొప్పదండి మండల యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కనుమల్ల రాజశేఖర్‌ను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామాకానికి సహకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రబాకర్ గౌడ్, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం, జిల్లా అద్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు పడాల రాహుల్, జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చొప్పదండి అసెంబ్లి యువజన కాంగ్రెస్ అద్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, చొప్పదండి మండల అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,కౌన్సిలర్లు కొట్టె అశోక్, మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మెన్ పురం రాజేశం, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, అసెంబ్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యాక్షులు ప్రేమ్, సంపత్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు చీకటి కుమార్, మునిగాల సుధాకర్, మావురాపు రాములు, కడారి శంకర్, నిజానపురం చందు, మండల ఉపాధ్యక్షులు సంబోజి సునిల్, మండలబిసి సెల్ జనరల్ సెక్రటరి బండారి అఖిల్, ఎన్ఎస్‌యూఐ మండల అద్యక్షులు వేణుగోపాల్, కొత్తూరి మహేష్, మునిగాల రాజేందర్, నెల్లి సంతోష్, గోస్కుల కొంరెల్లి, బొడిగే తిరుపతి, అనుమండ్ల సత్యంలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాగేపల్లికి కరువైన కార్యదర్శి

### ఇంచార్జీతో పాలన

*రామగిరి-ప్రభాతవార్త*



రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామా కార్యదర్శికి ప్రమో షన్‌పై రావడంతో ఇటీవలే బదిలీ కావడం జరిగింది దీంతో నాగేపల్లి గ్రామా పంచాయితీలో కార్యదర్శి లేకా ప్రజలకు నిత్యం ఖాళీ కుర్చీ దర్శన మిస్తొంది. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని నాగేపల్లిలో గ్రామా కార్యదర్శిగా పని చేస్తున్న రమ్యకు జూలై 31 ప్రమోషన్ రావడంతో అమె బదిలీ అయ్యారు. ఈ క్రమంలో నాగేపల్లికి కొత్త కార్యదర్శిని నియమించక పోవడంతో గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగహాణ కల్పించాల్సి కార్యక్రమాలు, తదితర కార్యక్రమాలు జరిపిచడంలో సర్పంచే పూర్తి బాధ్యతో నడిపించాల్సి వస్తుంది. ఈ క్రమంలో పాలన వ్యవస్థ,సీజనల్ వ్యాధులపై అవగహాణలు లోపిరిచడం జరుగుతుందని వేంటనే పూర్తి స్థాయిలో నియమించాలని గ్రామా సర్పంచ్‌తో పాటు ప్రజలు కోరతున్నారు. గ్రామా కార్యదర్శి పూర్తి స్థాయిలో లేకపోవడంతో ప్రజల సమస్యలు రోజు రోజుకు పేరుకు పోతున్నాయి. ఇప్పట్టికైన జిల్లా స్థాయిలో అధికారులు తక్షణమే కార్యదర్శిని నియమింస్తారో లేకా మాంకేటి అంటూ ఒదిలేస్తారో చూడాలి. దీనిపై మండల పంచాయితీ అధికారి కాటం భాస్కర్‌ను వివరణ అడుగగా ప్రసుత్తం చార్జీ కార్యదర్శిని నియమించడం జరిగిందని త్వరలో పూర్తి స్థాయి కార్యదర్శిని నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షుడిగా పెద్ది రాజేందర్

*చొప్పదండి ప్రభాతవార్త:*



మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీగా మెడిపల్లి సత్యం సూచన మేరకు మండలంలోని చాకుంట గ్రామానికి చెందిన పెద్ది రాజేందర్‌ను మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడిగా నియమిస్తూ జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షులు పడాల రాహుల్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన బాద్యతలను సక్రమంగా నిర్వర్తించి తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గఇంచార్జీ మేడిపల్లి సత్యం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ పురం రాజేశం, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అద్యక్షులు ముత్యం శంకర్, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*తిమ్మాపూర్, భాతవార్త:*



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాలలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను బుధవారం బీజేపీ సీనాయర్ నాయకులు పొల్సాని సుగుణాకర్‌రావు పరామర్శించారు. రామక్రిష్ణకాలనీకి చెందిన కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి తండ్రి నర్సింహారెడ్డి(84) మక్తపల్లికి చెందిన బీజేపీ నాయకులు చింతం శ్రీనివాస్ తండ్రి చింతం చంద్రయ్య(80)లు గత నాలుగు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈసందర్భంగా మండల బీజేపీ నాయకులు వారి మృతికి కారణాలు తెలుసుకొని పరామర్శించి సంతాపం ప్రకటించారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి, జిల్లా ఈసీ మెంబర్ మాపురపు సంపత్, మండల ఉపాధ్యక్షులు మార్క హరికృష్ణగౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్‌యాదవ్, కార్యదర్శి బోనాల మోహన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, రేగూరి సుగుణాకర్, రేగుల శ్రీనివాస్ తదితరులు మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## రాజన్నకు వెండి వస్తువుల బహూకరణ

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి పట్టణానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ గోలి తిరుపతి కవితలు 3 కిలోల వెండి వస్తువులను స్వామివారికి సమర్పించారు. రెండు వెండి చెమ్మలు, ఒక వెండి ప్లేట్ గిన్నెలను ప్రత్యేక పూజలు చేసి ఆలయ ఈవో ఎల్.రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్ ఉన్నారు.

## రామగిరి కాంగ్రెస్‌లో "ఐఎన్‌టీయూసీ" గ్రూప్‌లాట.?

*రామగిరి-ప్రభాతవార్త*

రామగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ఐఎన్‌టీయూసీ (చిచ్చు) గ్రూప్‌లాటను కొనసాగిస్తుందా.? అనే పలు అనుమానాలు పలువురు సీనియర్ రాజకీయా విశ్లేషకులు గుసగుసలు వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో సింగరేణి సంస్థలోని ఆర్జీ3 ఏరియాలో కార్మిక సంఘం (కాంగ్రెస్ పార్టీ అనుబంధ) "ఐఎన్‌టీయూసీ" చిచ్చు గ్రూప్‌లాటను కొనసాగిస్తుందా.. అనే అనుమానాలను మండలంలోని పలువురు సీనియర్ నాయకులు గుసగుసలు అడుకుంటు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దానికి నిదర్శనమే ఇటివలే ప్రారంభమైనా స్టడీ రూం కొనసాగింపులో ఐఎన్‌టీయూసీ ఏకపక్షంగా తదితర కార్యక్రమాలని దీంతో రాబోయ్యే రోజుల్లో రామగిరిలో కాంగ్రెస్ పార్టీ భవిషత్యు ఏంటి.? అలాగే ఆర్జీ3లో ఐఎన్‌టీయూసీ భవిషత్యు ఏంటి.? అసలు రామగిరిలో మండల (యాక్టింగ్) అధ్యక్షులు ఎవరు.? అనే అనుమానాల పలువురు తదితర నాయకులు వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా రామగిరి కాంగ్రెస్‌లో ఐఎన్‌టీయూసీ గ్రూప్‌లాటతో మండంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు పడుతున్నా, అదిష్టానం దృష్టికి వెళ్ళిన కానీ కాంగ్రెస్ నాయకత్వం చూసి చూడనట్లు వ్యావహారం ఎందుకు వ్యవహరిస్తుందో.? ఇప్పట్టికైనా ఈ ఐఎన్‌టీయూసీ కాంగ్రెస్‌తో పాటు తమ యూనియన్‌లో కొనసాగిస్తున్నా గ్రూప్‌లటాపై డివిజన్‌లోని, జిల్లాలోని కాంగ్రెస్ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి దారిన పెడాతారా.? లేకా ఐఎన్‌టీయూసీలోని సీనియర్ నాయకులు దృష్టి పెట్టి దారిన పెడాతారా.? అసలు ఐఎన్‌టీయూసీ గ్రూప్‌లటా ఏవిధంగా కొనసాగిస్తుంది మరో కథనం ద్వారా బయటకి తీసుకుచ్చే ప్రయత్నం చేద్దాం.!

## టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే ఆలయాలాభివృద్ధి

### -జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ

*కోనరావుపేట,ప్రభాతవార్త*



టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ అన్నారు. వేములవాడ అనుబంధ దేవాలయమైనా మామిడపిల్లి శ్రీ సీతారామస్వామి ఆలయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అరవణలో రూ.2.70 లక్షలతో మూత్రశాలలు, వాటర్ ట్యాంక్, కమ్యూనిటి హాల్ నిర్మించేందుకు ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మామిడిపల్లిలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జవ్వాజి మల్లయ్యగౌడ్,దేవేంద్ర దంపుతుల చిన్న కూతురు యమునకు మల్కపేట గ్రామానికి చెందిన కార్తీక్ గౌడ్‌తో వివాహం కాగా నూతన వధువరునలు ఆశ్వీర్వదించారు. సర్పంచ్ కొక్కుల భారత, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మనన బండనర్సయ్యయాదవ్, ఎంపీటీసీ ప్రభాకర్‌రావు,టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు తిరుపతి,ఎల్లారెడ్డి, నర్సయ్య, రవీందర్, జూనియర్ అసిస్టెంట్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఆసరా పెన్షన్లు

### -జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు

*చొప్పదండి ప్రభాతవార్త:*



ఆసరా పెన్షన్లు నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయ నిజిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు అన్నారు. ఈ మేరకు చొప్పదండిలోని ఆరవ వార్డు కు చెందిన దీకొండ మల్లయ్యకు ఆసరా ఫించన్ గుర్తింపు కార్డును అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంకొత్తగా మరో పది లక్షల ఫించన్లను అందించేందుకు ముందుకువచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే 2016 రూపాయలతో అ కుటుంబానికి ఎంతో ఆర్థిక భరోసాను ఇస్తుందని అన్నారు. గతప్రభుత్వం కేవలం 200 రూపాయల ఫించన్ మాత్రమే ఇచ్చేదని కాని రాష్ట్ర ముఖ్యమంత్రి వృద్దులకు, వికలాంగులకు, వితంతులకు ఆసరాగా ఉండాలని ఫించన్లను పెంపుదల చేశారని అన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమశాఖమంత్రి గంగుల కమాలకర్ చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌లకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం విజయవంతం

వేములవాడ, ప్రభాతవార్త :



75వ స్వతంత్ర భారత వజ్రోత్స వ వేడుకల్లో భాగంగా వేములవాడ ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, డిఎస్పీ నాగేంద్రచారి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా, ఆసుపత్రి సూపరిండెంట్ మహేష్‌రావు, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌రావు, లయన్స్ క్లబ్ సభ్యులు, పోలీసు సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, యువ ఫౌండేషన్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, యువకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు, డాక్టర్ మహేష్‌రావు, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వెంకటేష్, రూరల్ జడ్పీటీసీ ఏస వాణి, ఆరవ వార్డు కౌన్సిలర్ నీలం కళ్యాణి శేఖర్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రాపల్లి శ్రీధర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ-కరీంనగర్ రహదారిపై మిడ్ మానేరు నిర్వాసితుల ధర్నా

వేములవాడ, ప్రభాతవార్త :



మిడ్ మానేరు భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం కరీంనగర్– వేములవాడ ప్రధాన రహదారిపై నిర్వాసితులు ధర్నా చేశారు. కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించాలని ఇప్పటివరకు ఎన్నోసార్లు ఆందోళన చేపట్టినా ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం అందలేదన్నారు. నిరసన చేపట్టినప్పుడల్లా అధికారులు వచ్చి త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చిన నేటికీ నెరవేరలేదని మండిపడ్డారు. కలెక్టర్ ఆర్డీవో వరకు ఆందోళన విరమించేది లేదని రోడ్డుపై బైఠాయించారు. దాదాపు గంటపాటు రోడ్డుపై నినాదాలు చేస్తూ ఆందోళన చేయడంతో ఎక్కడికక్కడ కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. వేములవాడ పట్టణ సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది చేరుకొని ఆందోళనకారులను శాంతింపజేసి ధర్నాను విరమింపజేశారు.

## విగ్రహావిష్కరణకు చైర్‌పర్సన్‌ను ఆహ్వానించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ముదిరాజ్ సంఘం కరీంనగర్ జిల్లా ఉమ్మడి అధ్యక్షుడు జికూరి శ్రీహరి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పట్టణ ముదిరాజ్ సంఘ సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణను కలిసి హైదరాబాద్‌ని జూబ్లి బస్టాండ్ వద్ద ఈనెల 19న తొలి మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు రావాల్సిందిగా ఆహ్వానంను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జక్కని బాబు, అంజయ్య, మాడవేని భూమయ్య, తోకల సత్యనారాయణ, లక్ష్మణ్, శ్రీధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై ఆగని అరాచకాలు

రామడుగు, ప్రభాతవార్త:



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన తర్వాత కూడా కుల వివక్ష ,దళితులపై దాడులు, అత్యాచారాలు ఏమాత్రం తగ్గలేదని దళిత సంఘాల నాయకులు మండిపడ్డారు. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలోని పాఠశాలలో దళిత బాలుడు కుండలోని నీళ్లు త్రాగాడని ఉపాధ్యాయుడు ఆ బాలున్ని కొట్టి చంపారని, ఇందుకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహాజనసోషలిస్టు పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి తడగొండ శంకర్, మండల నాయకులు రేణుకుంట బాపురాజు, తడగొండ రాజు, శనిగరపు హనుమయ్య, మహేశ్, అంజయ్య, ఆరెపల్లి అనిల్, సాయి జయంత్, కలిగేటి గణేశ్, నాయి రాజయ్య, గుడిశె విజయ్ తదితరులున్నారు.

## ఉత్తమ వైద్యసిబ్బందికి ఘన సన్మానం

రామడుగు, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ వైద్యులుగా అవార్డును అందుకున్న ఎఎన్ఎం కృపారాణి, జ్యోతి, ఉత్తమ ఆశ వర్కర్లు రబియాను పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక కమలాకర్ ఆధ్వర్యంలో బుధవారం గోపాల్‌రావు పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నలుగురికి ఉత్తమ వైద్యులుగా అవార్డు రావడం మండలానికి గర్వకారణమని వైద్య సిబ్బంది అందరి సహాయ సహకారంతో 24 గంటలు మెరుగైన వైద్యం అందించడంతో కాయకల్ప అవార్డు రావడం అదృష్టమని కొనియాడారు. వైద్య సిబ్బంది ఇంకా ఉత్తమమైన సేవలందిస్తూ ప్రజల మన్ననలను పొందాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అలవాల శంకర్, మచ్చ రాజ్‌కుమార్, బుధారపు కార్తీక్, కొలిపాక నాగరాజు, శ్రీనివాస్, కార్తీక్, పంతగాని శ్రీధర్, సాయిశివ, శ్రీకాంత్, అజయ్, ప్రవీణ్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే దాము సతీమణి మృతి

### -సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ తుమ్మల వెంకట రమణరెడ్డి (దాము) సతీమణి మమతారెడ్డి బుధవారం ఉదయం ఆనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందారు. కాగా ఆమె మృతి పట్ల కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతి పట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కలత చెందారు.

**బిజెపి ఆధ్వర్యంలో ఘన నివాళులు...**

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ తుమ్మల వెంకటరమణరెడ్డి(దాము) సతీమణి మమతారెడ్డి బుధవారం ఉదయం ఆనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందగా పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేస్తూ పట్టణంలోని దాము ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం ఘన నివాళులర్పించారు. బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్, జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, కౌన్సిలర్ మర్రి పోచయ్య, బిజెపి, బిజెవైఎం నాయకులు తోకల సత్యనారాయణ, ఆర్మూర్ రంజిత్, బండారు రమేష్, కలికోట శ్రీకాంత్, కుడుకుల రఘు, మిట్టపల్లి శివకుమార్, విజయ్, మహిళలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంకు చెందిన లబ్ధిదారుకు బుధవారం గ్రామా సర్పంచ్ ఓదేలు కళాణ్య లక్ష్మి చెక్కును పంపిణీ చేశారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామానికి చెందిన గాండ్ల స్వప్న బాలక్ష్మిలు ఇటీవలే పెళ్లి చేసుకున్నారు. కాగా ప్రభుత్వ పథకం కళ్యాణి లక్ష్మికి దరఖాస్తు చేసుకోవడంతో వారికి ప్రభుత్వం నుంచి మంజూరైనా చెక్కును జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ ఆదేశాలతో గ్రామా సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, తెరాస పార్టీ గ్రామా శాఖ అధ్యక్షులు గద్దల శంకర్, దుద్దిళ్ల రాజు ఎర్రం శంకర్, కొండవేన ప్రభాకర్ యాదవ్, మహేందర్ బాలయ్య, పోశం తదితరులున్నారులున్నారు.

## ఆర్జీ3 జీయం మనోహర్ బదిలీ

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జీయం ఐత మనోహర్ బదిలీ అయ్యారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ ఐత మనోహర్‌ను బదిలీ చేస్తూ సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ కార్యలయం నుంచి బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా జీయంగా గత సంవత్సరం ఫిబ్రవరి 1 నుంచి జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఐత మనోహర్‌ను ఆర్జీ2 ఏరియా జీయంగా, అదే విధంగా ఆర్జీ2 ఏరియా జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న తన్నీరు వెంకటేశ్వర్ రావు (టివి రావు)ను ఆర్జీ3 ఏరియా జీయంగా బదిలీ చేస్తూ సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ కార్యలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

## మృతుని కుటుంబానికి ఓదార్పు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామంకు చెందిన ఏలువాక రామయ్య ఇటీవలే మరణించగా వారికి కుటుంబంకు జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించి ఓదార్చు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని ఆదివారంపేట్ గ్రామానికి చెందిన ఏలువాక రామయ్య ఇటటీవలే గుండెపోటుతో మరణించారు. కాగా బుధవారం జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ రామగిరి మండలంలోని నాయకులతో కలిసి వారి కుటుంబంను పరామర్శించి మృతిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమీటి చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్, తెరాస మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, సర్పంచులు పాశం ఓదేలు యాదవ్, తదితరులున్నారు.

## బెహరెన్‌లో వేములకుర్తి యువకుని మృతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని వేములుకుర్తి గ్రామానికి చెందిన దొనికెన రాజ్‌కుమార్(22) బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశం బెహరెన్ వెళ్ళి ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వేములకుర్తి గ్రామానికి చెందిన దొనికెన నడ్పి రాజం–లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు, పెద్ద కుమారుడు రాజ్‌కుమార్ ఇంటర్ వరకు చదివి బంధువుల సాయంతో విజిట్ వీసాపై బెహరెన్ వెళ్ళాడు. అక్కడ పలు కంపెనీలలో అవకాశం కోసం ప్రయత్నించగా ఎక్కడ అవకాశం దొరకకపోవడంతో స్నేహితుల సహకారంతో అక్కడ ఇళ్ళల్లో పనికి కుదిరాడు. ఆర్నెల్లు గడిచిన, చాలిచాలనీ జీతంతో ఇంటి వద్ద అప్పులతో మనోవేదనకు గురైన రాజ్‌కుమార్ సోమవారం రాత్రి తన రూంలో ఉరివేసుకుని మృతి చెందినట్లు తెలిసింది. దీంతో కుటుంబంలో విషాదం నెలకొంది. చేతికొచ్చిన కొడుకు మృతి చెందడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతదేహం త్వరగా గ్రామానికి తెప్పించాలని కోరారు.

## సెక్షన్ 41ఎసి ఆర్‌పిసిని రద్దు చేయాలి

### -అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



సెక్షన్ 41ఎసి ఆర్‌పిసిని రద్దు చేసి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని కోరుతూ మెట్‌పల్లి కోర్టు ఆవరణలో న్యాయవాదులు బుధవారం విధులను బహిష్కరించారు. అనంతరం ఆర్డీఒకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని విన్నవించారు. సెక్షన్ 41ఎసి ఆర్‌పిసి వల్ల పోలీస్ స్టేషన్‌లో నిందితులకు బెయిల్ ఇవ్వడంతో కక్షిదారులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వంలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం, సెక్షన్ 41ఏ చట్టాన్ని సవరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెల్ముల రాంబాబు, న్యాయవాదులు వెంకటనర్సయ్య, రాజ్‌మహ్మద్, బర్ల లక్ష్మణ్, భూమేశ్వర్, రాజరాం, సత్యం, నర్సయ్య, శెట్టి సుధాకర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఎన్నిక పట్ల హర్షం

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:



బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల జిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శులు రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్‌ల ఆద్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్‌లో సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణీ చేశారు. రాజకీయాలకతీతంగా బిసిలు సంఘటితమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రాగి సత్యనారాయణ, జిఎస్ ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలలు వరాల జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు దుంపటి మురళి, బియ్యని తిరుపతి, వరాల నరేందర్, కాయతోజి బ్రహ్మచారి, కె.శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఎంఐఎం ఆద్వర్యంలో శతాధిక వృద్ధురాలికి సన్మానం

### రూ.5 వేల నగదు పురస్కారం అందజేత

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



నగరంలోని ఖాన్‌పుర దుర్గమ్మ గడ్డ ప్రాంతానికి చెందిన 105 సంవత్సరాల జహురా బీ భర్త దివంగత అబ్దుల్ జానీ అనే శతాధిక వృద్ధురాలిని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆద్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సంధర్భంగా రూ.5వేల నగదు పురస్కారంతో పాటు, ఐదు లీటర్లల పవిత్ర జంజం క్యాన్ అందించి శాలువాతో ఆత్మీయంగా సన్మానించారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సంధర్భంగా సీనియర్ సిటిజన్స్ సన్మానించి గౌరవించాలనే సంకల్పంతో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, ఎంఐఎం ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, కార్పొరేటర్లు ఫిరోజ్ అఖిల్, శర్ఫుద్దీన్, ఆతిన, అలీబాబా, నాయకులు సాజిద్ ఖాండ్, ఖలీద్, సాజిద్ తదితరులున్నారు.

## నేడు క్రీడా పోటీలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని మహాత్మానగర్‌లోని రామ్‌లీలా మైదానంలో గురువారం కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, పీఆర్వో కైరి తిరుపతిగౌడ్ తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయిబాలకిషన్ సారధ్యంలో ఈపోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులు 9గంటలకు రామ్‌లీలా మైదానానికి రావాలని సూచించారు.

# మత పిచ్చిలో మునిగిపోతున్న బిజెపి ఎంపి సంజయ్

### -కావాలనే విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు

### -ముస్లిం మైనార్టీ నాయకుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



బిజెపి రాష్ట్ర అఅధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ మతపిచ్చిలో మునిగిపోతున్నారాని, మతిభ్రమించి ముస్లిం మైనార్టీలను కించపరిచే విధంగా వాఖ్యలు చేస్తున్నారాని, హిందూ ముస్లింలు కలిసి మెలిసి ఉండే సమాజంలో కావాలనే విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తున్నారాని ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మంది ముస్లిం పెద్దలు భారతదేశానికి స్వాతంత్ర్యం అందించడానికి తమ ప్రాణాలనే బలి ఇచ్చారాని గుర్తు చేశారు. అలాంటి మహనీయుల చరిత్ర తెలసుకోకుండా ఎంపి బండి సంజయ్ కుమార్ రెచ్చగొట్టే వాఖ్యలు చేయడం సరికాదన్నారు. 1780లో ఉత్తరాదిలో కంటె మొదలుగానే దక్షిణాదిలో స్వాతంత్ర్య పోరాటం మొదలైందని విశాఖ పట్టణంల ఈస్ట్ ఇండియా కంపెనీలో సుబేదార్‌గా పనిచేసే షేక్ అహ్మద్ అను పోరాటయోధుడు బ్రిటిషర్లపై తిరుగుబాటు చేశారాని గుర్తుకు చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎంతో మంది ముస్లిం పెద్దలు, యువకులు పోరాటం చేసి ఆకస్మిక మరణం పొందారాని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తెలుసుకోకుండా బిజెపి తెలంగాణ అద్యక్షుడు బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లు ముస్లింలను కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. ఆది నుండి ముస్లిం మైనార్టీలపై విషం చిమ్ముతూనే ఉన్నారాని, ఈ పద్దతి మార్చుకోవాలని హితవు పలికారు. ముస్లిం మైనార్టీలను కించపరిచే విధంగా మరోమారు ఇలాంటి వాఖ్యలు చేస్తే బండి సంజయ్‌కు తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ కరీం, మహ్మద్ షఫీ, మహ్మద్ షాహిద్, మహ్మద్ ఇర్షాద్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారించాలని వీఆర్‌ఎల నిరవధిక దీక్ష

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

సమస్యలు పరిష్కారించాలని కోరుతూ వీఆర్ఎ ఐక్య వేదిక పిలుపు మేరకు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇ బ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల వీఆర్‌ఎలు మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధికంగా దీక్ష నిర్వహిస్తున్నారు. ఇట్టి సమ్మెలో భాగంగా మూడు మండలాల వీఆర్‌ఎలు బుధవారం ధర్నా స్థలం నుండి బస్‌డిపో దాటి ఏకలవ్య విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయబద్ధమైన వీఆర్‌ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేసి వారి ప్రమోషన్లు కల్పించాలని, 55సం.లు నిండిన, పై బడిన వారి కుటుంబాలకు వారసత్వ ఉద్యోగాలు తకల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ జెఎసి గోరుమంతుల సుధాకర్, నాయకులు పుర్రె వినోద్, రఫీ, గంగాధర్, కైలాష్, రాజేంధర్, రాజగంగారాం, రాజకిషన్, నవీన్, మూడు మండలాల వీఆర్‌ఎలు పాల్గొన్నారు.

**వీఆర్‌ఎల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కారించాలి : నిజామాబాద్ ఎంపి అర్వింద్**




మెట్‌పల్లి డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మెట్‌పల్లి డివిజన్ మండలంలోని మెట్‌పల్లి, ఇ బ్రహీంపట్నం, మల్లాపూర్ మూడు మండలాల వీఆర్‌ఎలు చేపట్టిన నిరవధిక దీక్ష శిబిరాన్ని ఎంపి అర్వింద్ ధర్మపురి బుధవారం సందర్శించి తన పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి అర్వింద్ మాట్లాడుతూ తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారించాలని కోరుతూ దీక్ష చేపట్టిన వీఆర్‌ఎల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కారించాలని నిజామాబాద్ ఎంపి అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ ఇంచార్జి జెఎన్.వెంకట్, జిల్లా, మండల, పట్టణ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ప్రకటించిన జీవోలను విడుదల చేయాలి

### వీఆర్‌ఏల ఆద్వర్యంలో ఆర్డీవోలకు వినతులు

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు వీఆర్‌ఏలకు పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు, పదోన్నతుల జీవో విడుదల చేయాలని కోరుతూ వీఆర్‌ఏల జేఏసీ వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిల ఆద్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 24 వ రోజుకు చేరుకుంది. ఈ సంధర్భంగా బుధవారం వీఆర్‌ఏలకు సీఎం ఇచ్చిన న్యాయమైన ప్రకటనల జీవోలు విడుదల చేయాలని కోరుతూ కరీంనగర్ ఆర్డీవో ఆనంద్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి హుజురాబాద్ ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన హామీలను నెరవేర్చే వరకు సమ్మె విరమించబోమన్నారు. జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ కిన్నెర కొమురయ్య, కన్వీనర్ పూరెల్ల మధు, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, బొల్లం సంపత్‌వర్మ, రేవంత్, గాజుల తిరుపతి, నవీన్‌కుమార్, అనిల్, అవినాష్, అందె రవిందర్, రాజు. సంపత్, పద్మారావు, అజిత, వనిత, చందన, స్వాతి, మమత, శైలజ తదితరులున్నారు

## కొనసాగుతున్న వీఆర్‌ఎల సమ్మె

### - మంథని ఆర్డీఓ కార్యాలయం ముట్టడికి తరలిన వీఆర్‌ఎలు

ముత్తారం, ప్రభాతవార్త.



హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండల వీఆర్‌ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె 24వ రోజు బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా వీఆర్‌ఎల మండల అధ్యక్షులు ముసుకుల శివ కుమార్ మాట్లాడుతూ నేటికి 25 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 23వేల మంది వీఆర్‌ఎలు బ్రతుకులు రోడ్డుపై పడ్డాయని, అర్ధ ఆకలితో చాలీచాలని వేతనాలతో ఎన్నో సంవత్సరాలుగా గ్రామాల్లో పని చేస్తున్న వీఆర్‌ఎల బతుకులు మారడం లేదని అన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. అనంతరం మంథని ఆర్డీఓ కార్యాలయం ముట్టడికి మండల వీఆర్‌ఎలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఎల మండల ఉపాధ్యక్షులు ఊదరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, జిల్లా కో కన్వీనర్ అంజయ్య, మండలంలోని వీఆర్‌ఎలున్నారు. ఖ

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను రామగిరి మండలం ముస్త్యాల గ్రామ సర్పంచ్ రామగిరి లావణ్య మర్యాదపూర్వకంగా కలిశారు. జనగామ జిల్లా, పాలకుర్తిలో మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కలిసి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.

## పాత్రికేయున్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ఈనాడు పాత్రికేయుడు ఏలువాక కుమార్ తండ్రి రామయ్య ఇటీవల గుండె పోటు మృతి చెందగా పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కుమార్‌ను, ఆయన కుటుంబ సభ్యులను వారి స్వగ్రామమైన రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో బుధవారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా రామయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య, జడ్పీటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, రామగిరి జడ్పీటిసి మ్యాదరవేన శారద కుమార్ యాదవ్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, రామగిరి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శంకేసీ రవీందర్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు యాజమాన్యం తగిన చర్యలను చేపడుతుంది. ఈ మేరకు అధికారులు షిర్కే, ఎస్‌టి2 క్వార్టర్స్‌ను బుధవారం సంద ర్శించారు. డెంగ్యూ కేసు నమోదు అవ్వడంతో అధికారులు క్వార్టర్స్ ఏరియాను సందర్శించి అక్కడి పరిసరాలను పరిశీలించారు. తొట్టిల్లో, కూలర్లలో, ఖాళీ బాటిళ్లలో నిల్వ ఉన్న నీటిలో తోక పురుగుల కనిపించగా నీటిని తొలగించారు. అదేవిధంగా కార్మిక కుటుంబాలకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

## మానకొండూర్‌లో మెగా రక్తదాన శిభిరానికి విశేష స్పందన

**-రక్తదానం చేసిన సీఐ కృష్ణారెడ్డి.**

మానకొండూర్, ప్రభాతవార్త:



స్వాతంత్ర్య వజ్రోత్సవంలో భాగంగా మానకొండూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ జీవీ.రామకృష్ణారావు పాల్గొని రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిభిరంలో మానకొండూర్ సీఐ కృష్ణారెడ్డి, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది, టీఆర్ఎస్ మండల నాయకులు పురం అనిల్, కొండ్ర నిర్మల, కార్యకర్తలు, యువకులు 68మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జీవీ.రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వజ్రోత్సవంలో ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన సీఐ కృష్ణారెడ్డి, పోలీస్ శాఖ సిబ్బంది, టీఆర్ఎస్ నాయకులను జీవీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీప దివ్యదర్శన్‌రావు, డాక్టర్ వినీత, ఎస్‌హెచ్‌ఓ రాజునాయక్, సిద్ధం వేణు, దేవేందర్‌రెడ్డి, మండల టీఆర్ఎస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గుర్రం కిరణ్, రాయికంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్ ఎంపిక

**మహబూబాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:**

ఈ నెల 24,25 తేదీలలో మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి జూనియర్ ఎనిమిదవ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా నుండి ఈ నెల 20న జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ సెక్రటరీ బి. నాగమణి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ధృవీకరణ పత్రాలు తీసుకొని 14 సం॥లు నుండి 20 సం॥ల లోపు ఉన్న బాలబాలికలు పాల్గొనాలని కోరారు.

# సిఎంపిఎఫ్ నిధిని పెంచిన ట్రస్టీ బోర్డు సమావేశం

**- పెన్షన్‌దారుల్లో ఆనందాలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశంలోని బొగ్గు గని కార్మికుల సౌకర్యార్థం పెన్షన్ స్కీం 1998లో ప్రవేశ పెట్టారు. అప్పుడు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యునిగా ఉన్న జి.వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వంలో కార్మిక శాఖ మాత్యులుగా ఉన్నారు. ఆయన హయాంలోనే బొగ్గు గని కార్మికుల సాధక బాధలు స్వయంగా చూసిన వెంకటస్వామి చలించి పోయారు. బొగ్గు గని కార్మికుల రిటైర్‌మెంట్ అయ్యాక పడుతున్న బాధలు శాశ్వతంగా దూరం చేయాలనే ఉద్దేశ్యంతో 1998లో ఆయన కేంద్ర కార్మిక మంత్రిగా ఉన్న సమయంలో బొగ్గు గని కార్మికులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 24 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ పెన్షన్ పథకం ఒడిదొడుకులు వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. బొగ్గు గని కార్మికుల ఉద్యోగుల వాటాతోపాటు ఈ పథకాన్ని రూపొందించారు. అప్పుడు రిటైర్మెంట్ కార్మికులు అతి తక్కువగా ఉండటం, పెన్షన్ పొందే వారి సంఖ్య మరింత తక్కువ కావడంతో కొంత కాలం సాఫీగా జరిగింది. బొగ్గు గని కార్మికుల రిటైర్మెంట్ ఉద్యోగుల సంఖ్య పెరగడం, క్రమంగా పెన్షన్ పొందే కార్మికుల సంఖ్య కూడా రెట్టింపు కావడంతో సిఎంపిఎఫ్ నిధి లోటు బడ్జెట్‌గా మిగిలిపోయింది. దాదాపు 24వేల కోట్ల లోటు బడ్జెట్‌గా తయారై పెన్షన్ చెల్లింపుకే ప్రశ్నార్థకంగా తయార య్యింది. ఆ సమయంలో 2020 సంవత్సరంలో జెబిసిసిఐ మరియు కోల్ ఇండస్ట్రీ అధికారులు సుదీర్ఘమైన చర్చలు జరిపి కొన్ని ప్రతిపాదనలు అంగీకరించారు. ఇందులో బొగ్గు పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్న ప్రతీ టన్నుకు 10 రూపాయల చొప్పన పెన్షన్ నిధికి జమ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. కోల్ ఇండియాతోపాటు సింగరేణి కంపెనీ కూడా ఉత్పత్తి చేస్తున్న ప్రతీ టన్ను బొగ్గుకు 10 రూపాయల చొప్పన చెల్లిస్తుంది. ప్రస్తుతం ట్రస్ట్ బోర్డులో కోల్ ఇండియా నుంచి 88శాతం, సింగరేణి నుంచి 9.7శాతం, జిందాల్ టాటా సంస్థల నుంచి 2.3శాతం చొప్పన వంద శాతం ఫండ్స్ అందుతాయి. దేశ వ్యాప్తంగా ప్రతీ ఏడు 750 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. 2020 సంవత్సరంలో జెబిసిసిఐ, కోల్ ఇండియా అధికారులు నిర్ణయం ప్రకారం అధికంగానే రెండు సంవత్సరాలుగా నిధులు సమకూ రుతున్నాయి. కోల్ ఇండియా నుంచి సుమారు 650 కోట్ల వరకు చెల్లిస్తుంది. సింగరేణి సంస్థ కూడా 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధి ంచడం వల్ల అధికంగానే నిధులు చెల్లించింది. ప్రస్తుతం 10 నుంచి 15 రూపా యలకు పెంచాలని మంగళవారం నాగ్‌పూర్‌లోని కోల్ ఇండియా భవన్‌లో జరిగిన సమావేశంలో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ సైతం రామగుండం కేంద్రంలోనే ప్రాంతీయ కార్యాలయం ఉండాలని లేఖ రాశారు. దీంతో కార్మికులకు, రిటైర్డు కార్మికులకు, పెన్షన్ దారులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని కార్మిక నాయకులు, అధికారులు భావిస్తున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సుగుణాకర్‌రావు, గడ్డం నాగరాజు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని లింగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ భూమయ్య కూతురు. అలాగే మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామానికి చెందిన చానకొండ మంగరవీంద్రచారి కూతురు శ్వేత వివాహ వేడుకల్లో బుధవారం బీజేపీ నాయకులు పోలసాని సుగుణాకర్‌రావు, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్, బొగ్గుల రమేష్, సున్నాకుల శ్రీనివాస్, దుర్గం శ్రీనివాస్, మాదాస్ కుమార్, బీరం రమేష్, దాసరి తిరుపతి, సంపత్, సిరిసిల్ల చంద్రయ్య, రమేష్ లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి దయాకర్‌రావు**

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు17, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పటల్ నందు 75వ స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేడాక్టర్ తాటికొండ రాజయ్య, జనగామ జడ్పీచైర్మన్, కావాలని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితోనే ఆనాటి ఉద్యమ రథసారధి కేసీఆర్‌నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం చేపట్టి రాష్ట్రం సాధించకున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి ధ్రువపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీఓ జి.రాంరెడ్డి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, డీఎంహెచ్‌వో ఎ.మహేందర్, సూపరింటెండెంట్ సుగుణాకర్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ శ్రీవాణి, డాక్టర్ రవిరాథోడ్, డాక్టర్ ప్రసన్నకృష్ణ, ఎస్ఐ శ్రవణ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:



స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా డీఆర్డీవో కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వజ్రోత్సవాలలో భాగగా ఆగస్టు 8 నుండి 22వ వరకు ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమాన్ని నిర్వహించి ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేశారని, ఈ శిభిరంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు పాల్గొని అనుకున్న దానికంటే ఎక్కువ మంది ఈ శిభిరంలో పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, అరూరి రమేష్, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్, డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా వైద్యధికారి సాంబశివరావు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలల, కళాశాలలో నెలకొన్న సమస్యలను, దరిద్రరేఖకు దిగువనున్న విద్యార్థినిలకు తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు అడ్మిషన్ అవకాశం కల్పించాలని ఎబివిఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎంఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, యూఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల కళాశాలల ప్రారంభమై రెండునెలలు గడుస్తున్నప్పటికి వరంగల్ గురుకుల పాఠశాలలో ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణి చేయకపోవడంతో విద్యార్థులు విద్యను ఏ విధంగా కొనసాగిస్తారని అన్నారు. మరో దిక్కు వరంగల్ జిల్లాలోని మహాత్మ జ్యోతిరావుపేట గురుకులం పాఠశాలలో సొంత భవనాలు లేక అద్దె భవనంలో సౌకర్యాలు లేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ఉంటూ విద్యను అభ్యాసించే పరిస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీకాంత్, డపాక రాజేందర్, మారపల్లి క్రాంతి,సతీష్, వేణు, మాగ్గం సుమన్, వేణు, శ్రీకాంత్, పెద్దలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం స్పాట్ ప్రవేశాల దరఖాస్తు ఆహ్వానం

**నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి ఈ నెల 19న గిరిజ సంక్షేమ గురుకుల కళాశాల (బాలుర) యాకుబ్‌పూర్ వరంగల్‌లో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్ డిఎస్ వెంకన్న తెలిపారు. బాలికల ఖాళీ వివరాలు పర్వతగిరి ఎంపిసి 24, బిపిసి 17, పాలకుర్తి ఎంపిసి 20, బిపిసి 12, మూడుచెక్కలపల్లి ఎంపిసి 22, బిపిసి 5, హన్మకొండ ఎంపిసి 20, బిపిసి 20, వరంగల్ ఎంపిసి 1, బిపిసి 2 ఖాళీలు ఉన్నాయి. బాలుర ఖాళీల వివరాలు ఎంపిసి 18, బిపిసి 25, నర్సంపేట ఎంపిసి 22, బిపిసి 25 ఖాళీలు ఉన్నాయని వివరించారు. ఆసక్తి గల గిరిజన విద్యార్థులు ఒరిజనల్ సర్టిఫికెట్స్ 2 సెట్ల జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో బయోడేటాలో నేరుగా ఉదయం 10గంటలకు హాజరు కావెలనని తెలిపారు.

## ఎంపిడివోకు సన్మానం

**దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త**



దుగ్గొండి ఎంపిడివో కృష్ణప్రసాద్‌ను ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య శాలవాలతో ఘనంగా బుధవారం సన్మానం చేశారు. మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జిల్లా కలెక్టర్‌తో ఎంపిడివో ఉత్తమ అవార్డును పొందిన సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పుడు మరిచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ దేవేందర్‌గౌడ్,సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పంచాయతీ కార్యదర్శి వైనాల రాజు, టిఎ సమ్మయ్య, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలతో నిరుపేదలకు వరం

**దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు వరం లాంటిదని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్‌ఎఫ్ రిలీఫ్‌ఫండ్ చెక్కులను కందికొండ కృష్ణమూర్తి, సంగి విజయ, పోషాల రాజు, ఆడెపు పద్మలకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం కేసిఆర్ లక్ష్యమన్నారు. ఆసరా పెన్షన్‌లను ప్రవేశపెట్టి ఆసరగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాట్ల భద్రయ్య, స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, నాయకులు గొర్రె జనార్ధన్‌రెడ్డి, తోటకూరి రాజు, నరహరి భాస్కర్‌రెడ్డి, ఎలకంటి కుమారస్వామి, బీరం ప్రభాకర్‌రెడ్డి, మోడెం రాజమౌళి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, ఆగస్టు 17,ప్రభాతవార్త**

తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలో జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. వారి త్యాగాలను మరవకుండా వారికి గుర్తుగా ఈ రోజు నర్సంపేట మున్సిపాలిటిలోని ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రక్తదానం చేసిన యువకులకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారికి, హాస్పిటల్ సిబ్బందికి, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో, డిప్యూటి డీఎంహెచ్‌వో సూపరిడెంట్, అడీషనల్ కలెక్టర్, చైర్మన్ కమీషనర్,పార్టీ పట్టణ అద్యక్షుడు పార్టీ యూత్ అధ్యక్షుడు ఇతర నాయకులు పాల్గొన్నారు.





## పర్యావరణాన్ని కాపాడుదాం : కమీషనర్



**నర్సంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త**

అధిక సంఖ్యలో మొక్కలగాను నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడుదామని మున్సిపల్ కమీషనర్ గుంటి రజిని కిషన్ ఒక ప్రకటణలో తెలిపారు. బుధవారం ఆమె 21వ వార్డులు పూలు, పండ్లు , ఇతర నీడనిచ్చే మొక్కలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే బావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలన్నా, వాతావరణ కాలుష్యాన్ని నివారించాలన్నా మొక్కల పెంపకం వల్లనే సాధ్యమన్నారు. బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మునిగాల వెంకటర్‌రెడ్డి, కౌన్సిలర్లు లునావత్ కవిత, రాంబాబు, శ్రీదేవి, తిరుమల, మినుముల రాజు, రజిత, రాయిడి కీర్తి, నాగిశెట్టి పద్మ, గడ్డమీది సునిత, మహబూబ్‌పాషా, మల్లీశ్వరి, విజయ్‌కుమార్, ఓర్సు అంజలి, వేల్పుగొండ పద్మ, బోడ గోల్యా, బత్తిని రాజేందర్, పెండెం లక్ష్మి, వినోద, నాయిని సునిత, కొంకీస జ్ఞానసాగర్, యాకుబ్‌మియా పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నెక్కొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన జంగం స్వామి–రాజమణి కుమారుడు సందీప్ వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గటికి అజయ్‌కుమార్, మండల నాయకులు కాసు మల్లికార్జున్‌రెడ్డి, దేవనబోయిన విజేందర్, లైషెట్టి వినయ్, గోపగాని శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**దుగ్గొండి, ఆగస్టు 17, ప్రభాతవార్త**



క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుధవారం వజ్రోత్సవాల్లో భాగంగా మండల స్థాయిపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. ఆటలతో భవిష్యత్‌లో మంచి మార్గం ఉంటుందన్నారు. క్రీడలతో క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూస సమత రాజు, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఎంపిటిసి పిండి కుమారస్వామి, సర్పంచ్‌లు కొర్ర మధు, మోడెం విద్యాసాగర్, ప్రిన్సిపాల్ దేవేందర్, స్వప్న, ఐలయ్య, దేవేందర్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, కావ్య, రమేష్‌లు ఉన్నారు.

## జెఏసీ నూతన మండల కమిటీ ఎన్నిక

**ఖానాపురం, ఆగస్టు 17, ప్రభాతవార్త**



ఖానాపురం నూతన మండల జెఎసి కమిటీ అధ్యక్షునిగా బానోతు బిక్షపతిని ఎన్నుకున్నారు. జెఎసి నూతన మండల కమిటిని జెఎసి జిల్లా అధ్యక్షులు బైరబోయిన ఐలేష్‌ముదిరాజ్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమలో మండల ప్రధాన కార్యదర్శి కొండపర్తి రవికుమార్, గౌరవ అధ్యక్షులు రాగం సుదర్శన్, కోశాధికారి గోక నర్సయ్య, వీఆర్‌ఏలు సందీప్, రాజేష్, వమేందర్, వీరభద్రం, సంధ్య, మాధవి, మౌనిక వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పనిసరిగా రశీదు అందించాలి

**నల్లబెల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త**

రైతులు సాగు చేసే పంటల కోసం కొనుగోలు చేసే ఎరువులు, పురుగుల మందులకు ఫర్టిలైజర్ షాపు యజమానులు తప్పనిసరిగా రశీదు అందించాలని ఏడిఎ(ఎఫ్ఏసి) అవినాష్‌వర్మ షాపు యజమానులకు సూచించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ షాపులను బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఎ మాట్లాడుతూ కొనుగోలుకు సంబందించిన పురుగుల మందులపై రైతులకు బిల్లును అందజేయడంతో పాటు ఆ బిల్లులోనే అన్ని వివరాలను పొందుపరచాలని ఆయన ఆదేశించారు. ఎంఆర్‌పి ధరలకంటే అధిక ధరలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా ప్రతి కంపెనికి సంబందించిన పురుగుల మందు ఇన్వాయిస్ ఉంటేనే డిస్ట్రిబ్యూటర్ నుంచి కొనుగోలు చేసి ఆ మందును రైతులకు విక్రయించాలని ఇన్వాయిస్ లేని మందులు చట వ్యతిరేకమన్నారు. అలాంటి మందులతో పాటు నకిలీ మందులు విక్రయిస్తే ఆ షాపు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేస్తామని ఆయన హెచ్చరించారు. షాపులలో తనిఖీ చేసే అధికారం సంబందిత శాఖతో పాటు పోలీస్, విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్ అధికారులకు ఉంటుందని వారు తనిఖీ చేసే సమయంలో షాపు యజమానులు తప్పనిసరిగా సహకరించాలన్నారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి ఆర్.పరమేష్ తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బీఎస్సీ క్రాప్ ప్రొడక్షన్ కోర్సు

**నర్సంపేట, ఆగస్టు 17,ప్రభాతవార్త**

నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బీఎస్సి క్రాప్ ప్రొడక్షన్ కోర్సు నూతన కోర్సు ఈ సంవత్సరం ప్రవేశపెట్టినట్లు కళాశాల విద్యాకమీషనర్ నవీన్‌మిట్టల్, కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ చంద్రమౌళి ఒక ప్రకటణలో తెలిపారు. ఈ కొత్త కోర్సు ఎంతగానో ఉపయోపడుతుందని, విద్యార్థులు జీవితంలో తొందరగా స్థిరపడతారని తెలియజేశారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తులపై అవగాహనతో పాటు హార్టికల్చర్, అగ్రికల్చర్, ఫారెస్ట్, సీడ్స్ కంపెనీలు, ఫర్టిలైజర్ మొదలగు వాటిపై ఉద్యోగ అవకాశాలు కలవన్నారు.



# టీఆర్ఎస్ పార్టీలో మొదలైనా రాజీనామాల పర్వం

**-మండల యూత్ మాజీ అధ్యక్షుడి రాజీనామ**

**-పార్టీని వీడే ఆలోచనలో మరికొందరు**

**-మండలంలో చర్చనీయాంశంగా మారిన వైనం**

**-రాజీనామ పై అధిష్టానం ఆరా**

కోనరావుపేట,ప్రభాతవార్త

వేములవాడ నియోజకవర్గానికి అధికార పార్టీ టీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న కోనరావుపేట మండలంలో రాజీనామాల పర్వం ప్రారంభమైంది. అధికార పార్టీ పాలన పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ఇతర పార్టీల నుంచి నాయకులంతా చేరడంతో టీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా మారింది. అలాంటి కోటకు బీటలు పడింది. మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మండల యూత్ మాజీ అధ్యక్షుడు దుర్గం మహేష్ పార్టీ సభ్యత్వానికి రాజీనమా చేసి, జిల్లా అధ్యక్షుడికి పంపించాడు. ఈ విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. గత కొంత కాలంగా పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్న మహేష్ కొంత కాలంగా దూరంగా ఉంటున్నాడు. పార్టీలో కొందరి నాయకుల విధానాలు నచ్చక,ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను చూసి బయటకు వచ్చినట్లు చెబుతున్నాడు. అదేవిధంగా పార్టీ అవిర్భావం నుంచి జెండా కర్రలు మోసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత న్యాయం జరగడం లేదనీ, ఇప్పటి వరకు ఒక్క నామిటేడ్ పదవి కూడా అనుభవించిన నాయకులు సైతం పార్టీ మారే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. అంతేకాకుండా కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులతో టచ్‌లో ఉన్న తెలిసింది. మూడేళ్లుగా సర్పంచ్, ఎంపీటీసీ పదువుల్లో ఉన్నప్పటికి ప్రజలకు సరియైనా న్యాయం చేయాలదనే మనోవేదనతో ఉన్నవారు కూడా బయటకు వచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం.



ఇప్పటికైనా అధికార పార్టీలో వర్గపోరు కొనసాగుతుండగా, యూత్ అధ్యక్షుడి రాజీనామతో పోరు కాస్త మరింత రాసుకుందని మండలంలో జోరుగా చర్చసాగుతోంది. పార్టీలో రెండుగా వర్గాలు ఏర్పడగా, పార్టీ బలోపేతం వైపు అధిష్టానం దృష్టి పెట్టకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని, మరిన్ని జరిగే ఆవకాశం ఉందని పలువురు అధికార పార్టీ నాయకులే చెప్పడం విశేషం.ఇదే అదనుగా భావించిన కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు అధికార పార్టీలో ఉన్న అసమ్మతి నాయకులు,కార్యకర్తలతో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే మహేష్ రాజీనామ పై అధిష్టానం ఆరా తీసినట్లు సమాచారం. మండల నాయకుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.ఈ సందర్భగా 'వార్త'తో మండల యూత్ మాజీ అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ పార్టీ అంటే అభిమానం ఉన్నప్పటికి, పార్టీలో ఉన్న కొందరు నాయకులు పనితీరు నచ్చక బయటకు వచ్చినట్లు తెలిపాడు. అదేవిధంగా నిరుపేదలకు మెరుగైనా వైద్య సేవలందించే సీఎం కేసీఆర్ సహాయ నిధి చెక్కులు అందజేసే సమయంలో వారి నుంచి డబ్బులు వసూల్ చేయడం తనకు నచ్చలేదన్నాడు. అందుకే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు.వానలకు వాగుల పై ఉన్న వంతెనలు కూలిపోయిన,అధికారంలో ఉండి పట్టించుకోలేని పరిస్థితి అన్నారు. నాతో పాటు పార్టీ నుంచి బయటకు వచ్చేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నట్లు తెలిపాడు. త్వరలోనే తాను ఏ పార్టీలో చేరుతానో వివరాలు వెల్లడిస్తానని తెలిపారు.

## జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు పట్ల హర్షం

**- ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల చిత్రపటానికి పాలాభిషేకం**

తంగళపల్లి, ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయడం, ఒకేసారి 10 లక్షల పెన్షన్ల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ తంగళపల్లి మండలంలోని బద్దెనపల్లిలో టిఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకుడు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నేతలు ముఖ్యమంత్రి కేసీఆర్, సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మంత్రి కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ కృషివల్లే సిరిసిల్లకు మెడికల్ కాలేజీ రావడం జరిగిందన్నారు. దీంతో జిల్లాలో వైద్య విద్య పేదలకు పెరుగైన వైద్యం అందే అవకాశం ఉందన్నారు. సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలుపుతున్న కేటిఆర్‌పై అవాకులు చేవాకులు పేలే నాయకులు ఇకనైనా బుద్ధి తెచ్చుకోవాలని హెచ్చరించారు. జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సిలివేరి ప్రసూన నర్సయ య్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుగ్గిల్ల అంజయ్య, కొక్కిరాల ఆగంరావు, ఆవునూరి వెంకట రాములు, నక్క ప్రేమ్, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, బాషుమియా, ఆంజనేయులు, సూర్యారావు, శ్రీశైలం, దేవయ్య, మల్లయ్య, రాజు పాల్గొన్నారు.



# అన్నిదానాలలో కెల్లా రక్తదానం మిన్న

**-- రక్తదానం చేయండి మరొకరికి ప్రాణం పోయండి**

**-- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు**

జమ్మికుంట, ప్రభాత వార్త:

అన్ని దానాలలో కెల్లా రక్తదానం మిన్న అని, ఆపద సమయంలో రక్తం అవసరమయ్యే వారి కొరకు రక్తం అందించే వారు ప్రాణాదాతలతో సమానమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. బుధవారం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా జమ్మికుంట ప్రభుత్వఆసుపత్రిలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, జమ్మికుంట పట్టణ సిఐ కె. రామచంద్ర రావులతో కలిసి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఆగస్టు 8 వ తేది నుండి 22వ తేది వరకు ప్రతి రోజు ఏదో ఒక ప్రత్యేక కార్యక్రమంలో రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేయడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సమయంలో రక్తం అందక మృత్యువాత పడుతున్నారని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరోకరికి జీవితాన్ని ప్రసాదించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు పిలుపు మేరకు మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు రక్తం ఇవ్వడానికి ఆసుపత్రి ఆవరణలో క్యూ లైన్‌లో రక్తదానం చేయడం గర్వవించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ ఉడుగుల సురేష్, ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్, ఎక్సైజ్ ఎస్ఐ కబీర్ దాస్, జమ్మికుంట పట్టణ ఎస్ఐ యూనిస్ అహ్మద్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ భూపాల్ రెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా రక్తదానం చేసిన తంగళపల్లి మండల యువకులు

తంగళపల్లి, ప్రభాతవార్త :

భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాలను పురస్కరించుకుని బుధవారం



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా తంగళపల్లి మండల కేంద్రానికి చెందిన నూలుగొండ మల్లేశం, మండేపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త గాధగోని సాగర్‌లు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానమే ప్రాణదానమన్నారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

## కాంట్రాక్ట్ లెక్చరర్‌కు ఓయూ డాక్టరేట్

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న తెలుగు ఒప్పంద అధ్యాపకుడు ఎం.వి.లక్ష్మణ్‌రావు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ డిగ్రీ పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీలక్ష్మి తెలిపారు. 'తెలుగులో చారిత్రక నవలలు – జాతీయ భావన' అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిశోధనా పట్టా ప్రకటించిందని తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ పి.సుమతి నరేంద్ర పర్యవేక్షకులుగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీలక్ష్మితో పాటు తెలుగు విభాగం అధిపతి డాక్టర్ మట్టా సంపత్‌కుమార్‌రెడ్డి, జి.శ్రీధర్‌రావు, డాక్టర్ బి.రజినీదేవి, ఎన్.వెంకటరమణ, కె.శ్రీలత, సతీష్‌కుమార్, అధ్యాపకులు లక్ష్మణ్‌రావుకు అభినందనలు తెలియజేశారు.

## వజ్రోత్సవాలలో బాగంగా రక్తదానం చేసిన ప్రజాప్రతినిధులు

గంగాధర,ప్రభాతవార్త...

స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలలో బాగంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పిలుపు మేరకు మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో



బుధవారం రక్తదానం శిభిరాన్ని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశకర్ ప్రారంభించారు. మండలంలోని గ్రామాలల ప్రజాప్రతినిధులు రక్తలదానం చేశారు. ఈసందర్బంగా డాక్టర్లు అందుబాటులో ఉండి ఆరోగ్య సమస్యలను పరిక్షించారు. రక్తదానం శిబిరం పూర్తి అయ్యేంతవరకు కేంద్రంలో ఉండి దాతలను పరామర్శించారు. రక్తదానం చేసిన వారందరికి ప్రశాంశాపత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటి చైర్మన్ సాగి మహిపాల్‌రావు,గంగాధర సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్,టిఆర్ఎస్‌పార్టి మండాలధ్యక్షులు మేచినేణి నవీన్‌రావు,గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

కోరుట్ల, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల నిర్వాహణలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 75మంది రక్తదాతల నుండి రక్తాన్ని స్వీకరించాలని టార్గెట్ పెట్టుకోగా వంద మందికి పైగా రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదానికి కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలివచ్చారు. కాగా రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గుగులోత రవి సందర్శించి, రక్తదాతలను అభినందించి రక్తదాన ప్రశంసాపత్రాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రవి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎతంగా పెరిగినప్పటికీ రోగికి రక్తం అవసరమైనపుడు మానవతా దృక్పథంతో రక్తదానం చేసినపుడే ప్రాణాలు



నిలుస్తాయన్నారు. మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ మాట్లాడుతూ తాను కూడా డెలివరీ సమయంలో రక్తదానం స్వీకరించాల్సి వచ్చిందని, అప్పుడు తాను రక్తదానం ఆవశ్యకతను స్వయంగా అనుభవించానని, ఇంతమంది రక్తదాతలు స్వచ్ఛందంగా రక్తదాఆనికి తరలిరావడం ఆనం దంగా ఉందన్నారు. అనంతరం తహశీల్దార్ రాజేష్, కమీషనర్ అయాజ్, యువనాయకుడు సంజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, వైద్యులు పసునూరి మనోజ్‌కుమార్‌లు రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ ట్యాంక్ సిబ్బంది సేకరించిన రక్తయూనిట్లును బ్లడ్ బ్యాంక్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్, కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సై సతీష్, తెరాస పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, క్లబ్ అధ్యక్షుడు గంఢ్ర అజయేందర్‌రావు, కార్యదర్శి గుంటుక మహేష్,



నాయకులు ప్రకాష్, ఉషాకిరణ్, దిలీప్‌రావు, మధు, ప్రవీణ్, జగన్, యువజన సంఘాల సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

### - పెద్దపల్లి ఎసిపి సారంగపాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాత్రిపూట ఎలాంటి కారణాలు లేకుండా బయట తిరిగినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించైనా ఇబ్బందులకు కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పెద్దపల్లి ఎసిపి సారంగపాణి అన్నారు. మోటార్ బైక్‌ల సైలెన్సర్లను తొలగించి అధిక శబ్ధం వచ్చేలా శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన ఉపేక్షించేది లేదని, చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సంఘటనలపైనా 100కి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## రక్తదానం చేసిన టీఆర్ఎస్ కార్యకర్తలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



భారత 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం మానకొండూర్ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవీ.రామకృష్ణారావు ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మన్నెంపల్లి టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పారునంది జలపతితో పాటుగా 10మంది టీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల రమేష్, ఆత్మ కమిటీ అద్యక్షుడు పాశం అశోక్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి వారిని అభినందించారు.

## రక్తదానం చేసిన ఉప సర్పంచ్

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



75వ స్వతంత్ర వజ్రోత్స వాల్లో భాగంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వ హించిన రక్తదాన శిబిరంలో కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామ ఉప సర్పంచ్ లింగాల కుమార్ రక్తదానం చేశారు. కాగా రక్తదాత ఉప సర్పంచ్ లింగాల కుమార్‌కు ఈ సందర్భంగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. కాగా రక్తదానం చేసిన ఉప సర్పంచ్‌ను పలువురు అభినందించారు.

## రక్తదాతలు ప్రాణదాలతో సమానం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఆరోగ్యకరంగా ఉన్నవారు రక్తదానం చేయాలని, ఆపత్కాల సమయంలో రక్తం అవసరమయ్యే వారి కొరకు రక్తాన్ని అందించే వారు ప్రాణదాలతో సమానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ప్రతీ నియోజక వర్గ పరిధిలో 75 మంది రక్తదాతలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నా మని, ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రక్తం సేకరిస్తున్నామని, అదనంగా వస్తున్న వారి నుంచి ప్రతిజ్ఞ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల ఉధంతాలు సుమోటోగా కేసు నమోదు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల ఉధంతాలు సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేయాలని పెద్దపల్లి బిసి సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల మహేష్ కోరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల ఉధంతాన్ని సుమోటోగా తీసుకొని కేసును స్వీకరించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. హైకోర్టు, పోలీసు శాఖ ఈ విషయం మీద దృష్టి సారించి తప్పకుండా బాధితులకు న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ బాధితులకు న్యాయం జరిగేంత వరకు కూడా నిరంతరం పోరాటం న్యాయపరంగా, రాజ్యాంగ బద్ధంగా నిరసనలు వ్యక్తం చేసి చివరి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. సమావేశంలో మైనారిటీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు నజీమొద్దిన్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీమ్, ఎన్ఎస్ఈ జిల్లా కార్యదర్శి ఉదయ్ రాజ్, కాంగ్రెస్ పిసిసి నాయకులు తమ్మనవేని కుమార్, ఊరేటి కుమార్, బీరెల్లి ప్రశాంత్, ఉప్పుల వెంకటేష్, సుమంత్ తదితరులున్నారు.

## సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 18న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగబోయే భారీ బహిరంగ సభస్థలిని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నేడు కోరుట్లలో నిర్వహించే బహిరంగ సభను ప్రతి బూత్ నుండి పెద్ద ఎత్తున ప్రజలు, యువతను సభకు తరలిరావానలి, ఇట్టి సభను విజయవంతం చేయాల సూచించారు. ఆయన వెంట నాయకులు జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు సురభి భూంరావు, కోరుట్ల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ డాక్టర్ జెఎన్.వెంకట్‌లతో పాటూ పలువురు బీజేపీ సీనియర్ నాయకులున్నారు.

## 21న పకడ్బందీగా హరితహారం నిర్వహణ

### - రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల నిర్వహణపై అటవీ శాఖ స్పెషల్ సిఎస్ శాంత కుమారితో కలిసి అన్ని జిల్లా కలెక్టర్‌లతో ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు 21న రాష్ట్ర వ్యాప్తంగా హరితహారం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో మొక్కలు నాటాలని, అవసరమైన మేర మొక్కలు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంచుకోవాలని, గ్రామ పంచాయతీలో నాటిన మొక్కల సంరక్షణ కోసం ఉపాధి హామీ పథకం కింద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 2.5లక్షల మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని, పెద్దపల్లిలోని ట్యాంక్ బండ్ వద్ద ఉదయం ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం ప్రారంభిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులున్నారు.

## కమాన్‌పూర్ మండల నూతన కార్యవర్గం ఏర్పాటు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



రాష్ట్రోపాధ్యాయ సంఘం కమాన్‌పూర్ మండల అధ్యక్షులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్ పూర్ గణిత ఉపాధ్యాయులు గడ్డం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల సిద్ధిపల్లి ఉపాధ్యా యులు మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా కార్య దర్శిగా ప్రాథమిక పాఠశాల పేరపల్లి ఉపాధ్యాయులు పినుమల్ల నర్సింగం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు జిల్లా మండల బాధ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## సింగరేణి ఉత్తమ ఉద్యోగికి ఘన సత్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగ రేణి ఉత్తమ ఉద్యోగి నిలిచిన రామ గుండం ఓసిపి 3 హెడ్ ఓవర్ మెన్‌గా పని చేస్తున్న మాదాసి రామ్మూర్తిని బుధవారం గోదావరిఖని చౌరస్తాలో జాగృతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జాగృతి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు దీటి బాలరాజు, శ్రీ ధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదిక అధ్యక్షుడు కౌటం బాబు, కొంకటి పోశం, మోహిద్ సన్నీ, కారం వినయ్, కుంట సాయి, మోహిన్ పాషా తదితరులున్నారు.

## అన్ని మేనేజ్మెంట్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

**- టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోర్నాల భూపాల్‌రెడ్డి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో తీవ్ర నాన్చివేత ధోరణి అవలంభిస్తోందని టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తంగలపల్లి కేజీబీవీలో ఉపాధ్యాయ సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవో విషయంలో ఎందరో ఉపాధ్యాయులు తమ స్థానికతని కోల్పోయారని, వారికి న్యాయం చేసే విషయంలో ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించడం లేదన్నారు. గత 4 సంవత్సరాలుగా బదిలీలు మరియు ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు లేక నైరాశ్యంలో ఉన్నారని అన్నారు. రేపు మాపు బదిలీలు అంటూ ప్రభుత్వం కాలయాపన చేస్తూ ఉపాధ్యాయులను మభ్యపెడుతుందని అన్నారు. ఉపాధ్యాయ పోస్టులను జోనల్ పోస్టులుగా మార్చాలని, అన్ని మేనేజ మ్రెంట్‌ల ఉపాధ్యాయులకి బదిలీలు, పదోన్నతులు కల్పించాలని వేతనాలను ప్రతినెలా మొదటి తేదీనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణాధికారుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి విద్యావా లంటీర్లను నియమించాలని, పారిశుధ్య కార్మికుల సేవలను వినియో గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పురం వాసుదేవరావు, మండల అధ్యక్షులు బండి ఉపేందర్, జిల్లా నాయకులు మరింగంటి శ్రీకాంత్, కేజీబీవీ కోకన్వీనర్ కోడం పుష్పలత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో 1994-95వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివి మంచి ఉత్తీర్ణత సాధించి ప్రస్తుతం ఉన్నత ఉద్యోగాల్లో విదేశాల్లో స్థిరపడిన అలనాటి అపూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో నేడు చదువుతున్న విద్యార్థులకు 30 వేల రూపయాలతో ప్రత్యేక యూనిఫాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా విక్రుతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్తులు బాగా చదివి తాము చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పెద్ది శ్రీనివాస్, నాయకులు సిరికొండ శ్రీనివాస్, పులి సత్యం, ఉపాధ్యాయులు నరేష్, రవి, చంద్రకళ, సుజాత, పూర్వ విద్యార్థులు కట్కూరి ముఖేష్, బండ శంకర్, మల్యాల దేవరాజు, నేరెళ్ల బాబు, కొలిపాక ప్రభాకర్, అయిరినేని శ్రీనివాస్, జగన్ మోహన్‌రావు, మార్త మల్లేశం, బత్తుల కమలాకర్, రాగుల దాసు, వెంగల శ్రీనివాస్, చిలుక రాములు, తిప్పని రాములు, నాయిమ్ పాషా, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, గడ్డం గంగాధర్, బత్తుల ఏసుమణి, చెన్నమనేని హరిత తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పుస్తెమట్టెల బహుకరణ

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండల కేంద్రానికి చెందిన సిరికొండ లచ్చయ్య కుమార్తె సిరికొండ రేణుక వివాహానికి చందుర్తి మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. సిరికొండ లచ్చయ్య మరణించడంతో కుటుంబం నిరుపేద కావడంతో అయ్యప్ప సేవా సమితి వారు ముందుకు వచ్చి పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వామి మేడిశెట్టి రాజు, జడ్పిటిసి నాగం కుమార్, సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, నాయకులు పులి సత్యం, చిలుక త్రిభువన్, మర్రి మల్లేశం, లింగాల రాజయ్య, రాములు, పోతరాజు రవి, రవీందర్‌రెడ్డి, సిరికొండ మల్లయ్య, కొత్త గణేష్, మల్లారం కిషన్, మెరుగు తిరుపతి, విష్ణు, సిరికొండ కనకయ్య, సిరికొండ తిరుపతి, మార్త గంగాధర్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



## సామూహిక గొర్రెల షెడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీపీ పడగల మానస,

**జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిర్యాల భాస్కర్ యాదవ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామంలో గొర్రెల షెడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ మానస, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 11 లక్షల వ్యయంతో 11 గొర్రెల షెడ్డు నిర్మాణాలకు నిధులను మంజూరు చేసిన మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, సర్పంచ్ కొయ్యడ ఎల్లవ్వ నాంపల్లి, ఎంపిటిసి కుంటయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, యాదవ సంఘం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, టిఆర్ఎస్ నాయకులు కురుమ రాజయ్య, ఎల్లం, కనకయ్య, స్థానిక గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు జీల కొమురయ్య, ఏపీవో నాగరాజు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామాలలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొయ్యడ ఎల్లవ్వ నాంపల్లి, మిట్టపల్లి పద్మ జవహర్‌రెడ్డి, ఎంపీటీసీ కుంటయ్య, టిఆర్ఎస్ బిసి సెల్ మండల అధ్యక్షుడు అరుకుటి మహేష్ యాదవ్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నల్లగొండ ప్రవీణ్, కనకయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కురుమ రాజయ్య, ఎల్లం, బాలయ్య, పర్శరాములు, ఉపసర్పంచ్ నాయిని వేణు, మల్లారం నరేష్, రాజశేఖర్, చందు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన

*రుద్రంగి, ప్రభాతవార్త :*

జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే ఆదేశాల మేరకు రుద్రంగి ఎస్ఐ



విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు మూఢనమ్మకాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ నిబంధనలు దొంగతనాలు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పోలీసు కళా బృందం ఇంచార్జి సతీష్ చరణ్ ఆధ్వర్యంలో పోలీసు కళాకారులు ప్రజలకు తమ ఆట, పాటల రూపంలో అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకుల నుండి డబ్బులను కాజేసినచో 1930 నెంబర్‌కు 24 గంటల్లోపు ఫోన్ చేస్తే డబ్బులు తిరిగివస్తాయని తెలిపారు. ప్రజలకు బాల్య వివాహాలు, గల్ఫ్ మోసాలపై అవగాహన కల్పించారు.

## మూడపల్లి సర్పంచ్‌కు సన్మానం

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండలం మూడపల్లి సర్పంచ్ చిలుక అంజిబాబును జిల్లా



పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. మూడపల్లి గ్రామం ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక కాగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప నవీన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ షాప్‌ను ప్రారంభించిన ఎంపీపీ పడగల మానస

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండల కేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన షణ్ముఖ



ఎలక్ట్రికల్స్, ప్లబింగ్ షాపును ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రజలు, స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస, షాపు నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## నేడు క్రీడా పోటీలు

*తిమ్మాపూర్, ప్రభాతవార్త:*

వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని మహాత్మానగర్‌లోని రామ్‌లీలా మైదానంలో గురువారం కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, పీఆర్వో కైరి తిరుపతిగౌడ్ తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయిబాలకిషన్ సారధ్యంలో ఈపోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులు 9గంటలకు రామ్‌లీలా మైదానానికి రావాలని సూచించారు.

# ఊపందుకుంటున్న మానేరు పరిరక్షణ సమితి ఉద్యమం

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో బుధవారం మానేరు పరిరక్షణ సమితి నాయకులు భవిష్యత్తు కార్యాచరణపై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా మానేరు నదిలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌లకు వ్యతిరేకంగా ప్రారంభమైన ప్రజా ఉద్యమం వారం క్రితం కనగర్తిలో ఇసుక లారీలను నిలిపివేయడంతో ఉద్యమం మరింత ఊపు అందుకుందని, ఇసుక లారీల కారణంగా విధ్వంసం అయిపోయిన రోడ్ల దుస్థితిని భరించలేని కనగర్తి ప్రజలు ఇటీవల వందలాది ఇసుక లారీలను నిలిపివేసి రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులు దిగి వచ్చి గ్రామస్థులను బుజ్జగించి ఎన్ని ప్రయత్నాలు చేపట్టిన ఇక ఇసుక దందా కొనసాగేది లేదని గ్రామస్థులంతా ఏకమై తేల్చి చెప్పారు. తమ వనరులను, జీవనోపాధులను దెబ్బతిస్తున్న ఇసుక మైనింగ్‌పై మానేరు పరిరక్షణ సమితి పేరిట ఉద్యమకారులు ఒక సంస్థను ఏర్పాటు చేసుకుని కరపత్రాలు పంచుతూ బ్యానర్లను కట్టి ప్రజల్ని చైతన్య వంతులను చేస్తూ ఉద్యమిస్తున్నారు. కనగర్తిలో ఇసుక లారీలను నిలిపివేసిన ఊపుతో మరిన్ని ప్రజా నిరసన కార్యక్రమాలను చేపట్టుటకై నేడు మానేరు పరిరక్షణ సమితి నాయకులు సమావేశం అయి భవిష్యత్తు కార్యాచరణను చర్చించారు. రైతులను ఊడగట్టి త్వరలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపడతామని తీర్మానం చేశామని అన్నారు. ప్రభుత్వం తన తప్పిందని గ్రహించి ఇసుక క్వారీలను రద్దు చేసే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేరు పరిరక్షణ సమితి కన్వీనర్ అంబటి కరుణాకర్ రెడ్డి, కదంబాపూర్ సర్పంచ్ తాళ్లపల్లి లక్ష్మణ్, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు దాసరి ఉష, మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య, నాయకులు ముద్దసాని సురేష్ రెడ్డి, నోముల మాధవ రెడ్డి, నోముల సదాశివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నాడు దినసరి కూలి.... నేడు వ్యాపారి

### -- దళిత బంధు యూనిట్‌ను ప్రారంభించిన రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన దళిత బంధు పథకంలో భాగంగా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన జన్నే శ్యామల కిరణ్ దళిత బంధు పథకం కింద మంజూరైన 10 లక్షలతో శ్యామల సారీ సెంటర్‌ను బుధవారం రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితులను ధనవంతులను చేయడానికి తెలంగాణ సిఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకాన్ని ఏర్పాటు చేశారని, ఈ పథకం యావత్ భారత దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దళితులను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా సమాజంలో చిన్న చూపు చూస్తున్నారని వాళ్ళని ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం దళిత బంధునే పథకాన్ని రూపకల్పన చేసి ప్రారంభించారని వారన్నారు. ఈ పథకాన్ని వినియోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని వారన్నారు. సిఎం కేసీఆర్ దళితులందరూ కృతజ్ఞత భావంతో మెదగాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు శాలువలు కప్పి ఆశీర్వదించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు), పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు గంగారపు ప్రదీప్, మేకమల్ల వెంకటేష్, తోకల సత్యం, టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు అంబాల రాజ్ కుమార్, భద్రయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## గంగపుత్రుల అభివృద్ధికి అండగా సిఎం కేసీఆర్

### -- మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

గంగపుత్రుల అభివృద్ధికి అండగా సిఎం కేసీఆర్ నిరుపేద గ్రామీణ గంగపుత్రుల అభివృద్ధికి సిఎం కేసీఆర్ అండగా ఉన్నారని గంగపుత్ర సంఘం హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్ అన్నారు. జమ్మికుంట మండల పరిధిలోని కోరపల్లి గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధుల నుండి మంజూరైనా 6.40లక్షల రూపాయలతో నిర్మించిన గంగపుత్ర సంఘ భవనాన్ని ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు కడవేరుకు మమత, మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ వైస్ చైర్మన్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ ప్రభుత్వం కులవృత్తులకు అండగా నిలిచిందని అన్నారు. గంగపుత్రులకు వృత్తి పరమైన చేయూతను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. ఇక్కడ గంగపుత్ర సంఘం ఏరువ ఓదెలు జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం వైస్ చైర్మన్ ముద్రగడ నవీన్, నాయకులు టంగుటూరి రాయమల్లు, కరంకొండ సదానందం, మద్దిల రమేష్, రాంమోహన్, ఉమేష్, సంజీవ్, శ్రీధర్, వెంకటస్వామి, రాజబాబు, సందీప్, శ్రావణ్, రమేష్, దేవేందర్, శ్రీనులతో పాటు పాల్గొన్నారు.



## భూవివాదంలో ఇద్దరు వ్యక్తులపై కత్తులతో దాడి

### -- తీవ్ర గాయాలు

### -- ఆసుపత్రికి తరలింపు

*వీణవంక, ప్రభాత వార్త:*

భూవివాదంలో ఇద్దరు వ్యక్తులపై ప్రత్యర్థి కుమారుడు కత్తితో దాడి చేయగా తీవ్ర గాయాలు అయిన సంఘటన బుధవారం వీణవంక మండల కేంద్రంలో జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం... వీణవంక మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయం ముందు నోముల శ్రీనివాస్ అనే వ్యక్తిపై స్థలం కలదు. అట్టి స్థలానికి దానికి పక్కన గల గెల్లు సమ్మయ్య 13 సంవత్సరాల క్రితం 65 వేలు అడ్వాన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. పూర్తి డబ్బులు సమ్మయ్య చెల్లించడంలో జాప్యం కావడంతో సదరు పట్టాదారు దానిని అదే గ్రామానికి చెందిన బొంగోని రాజుకు పట్టా చేయించాడు. దీనిపై ఇరువురి మధ్య నెలరోజుల నుంచి పంచాయితీ కొనసాగుతుంది. ఈ రోజు సైతం పంచాయితీ వాయిదా పడింది. సమ్మయ్య కుమారుడు కౌశిక్ ఆకస్మాత్తుగా గ్రామ పంచాయితీ వద్ద ఉన్న గెల్లు మల్లయ్యతో పట్టాదారు కుమారుడు అయిన నోముల అక్షయ్‌లపై కత్తితో మెడలపై దాడి చేయగా తీవ్ర రక్తస్రావం కావడంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని ఆసుపత్రికి తరలించారు. కాగా అక్షయ్ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. దాడికి పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.



## రక్తదానం చేయడం అదృష్టంగా భావించాలి

### -- మున్సిపల్ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

రక్తదానం చేయడం తన అదృష్టంగా భావించాలని జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ అన్నారు. వజ్రోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్



తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కౌన్సిలర్ శ్రీనివాస్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి రక్తం విలువ తెలుస్తుందని, ప్రమాదవశాత్తు గాయపడి సమయానికి రక్తం దొరకక మన కళ్ళ ముందే ఎంతో మంది చనిపోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, కాబట్టి ఆరోగ్యవంతమైన యువతి, యువకులు రక్తదానం చేయాలని ఆయన అన్నారు. తనతో పాటు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు భోగం వెంకటేష్ తన పుట్టినరోజు పురస్కరించుకొని రక్తదానం చేయడం చాలా సంతోషమని, వీరి ఉత్సహాన్ని చూసిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ సమ్మయ్య, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి వారిని అభినందించారు.

## రెవెన్యూ అధికారుల రక్తదానం

*వీణవంక, ప్రభాత వార్త:*

75వ స్వాతంత్ర్య దిన వజ్రోత్సవాల్లో భాగంగా హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బుధవారం రక్తదానం శిబిరం జరిగింది. ఈ శిబిరంలో వీణవంక తహశీల్దార్ కార్యాలయం నుండి డిప్యూటి తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, రెవెన్యూ పరిశీలకులు రవీందర్, ప్రవీణ్‌లు రక్తదానం చేశారు.

## రక్తదానం చేసిన టీఆర్ఎస్ కార్యకర్తలు

*తిమ్మాపూర్, ప్రభాతవార్త:*

భారత 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం



మానకొండూర్ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీవీ.రామకృష్ణారావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మన్నెంపల్లి టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పారునంది జలపతితో పాటుగా 10మంది టీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల రమేష్, ఆత్మ కమిటీ అధ్యక్షుడు పాశం అశోక్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి వారిని అభినందించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలి

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 17, ప్రభాతవార్త:*

ఈ నెల 18న కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నారాయణ స్వామి బుధవారం ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ జయంతి ఉత్సవాలలో గౌడ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఆదిలాబాద్ వార్త

# మారుమూల గ్రామాల ఆదివాసీలకు మెగా వైద్యశిబిరం ఏర్పాటు






సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ, వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఆదిలాబాద్, ప్రభాతవార్త

మారుమూల ఆదివాసీ, గిరిజన ప్రజలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో జిల్లా పోలీసు యంత్రాంగం బుధవారం నార్నూర్ మండలంలోని ఖైర్ దాట్వా గ్రామంలో అప్రిరోన్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, జిల్లా వైద్యశాఖ సహకారంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా జిల్లా ఎస్పీ డి. ఉదయ్‌కుమార్‌రెడ్డిని ఆదివాసీ సాంప్రదాయాలు, దప్పుడు వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం తెలిపి ఆహ్వానించారు. అనంతరం జిల్లా ఎస్పీ, ఉట్నూర్ ఏఎస్పీ కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుమూల ఆదివాసీ ప్రజలకు, గిరిజనులకు ఇలాంటి వైద్య సదుపాయాలు అందించేందుకు సహకరించిన వైద్య బృందానికి జిల్లా పోలీసు యంత్రాంగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గాదిగూడ పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. అనంతరం రికార్డులను పరిశీలించి, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్పీ ఉట్నూర్ హర్షవర్ధన్ శ్రీవత్సవ, నార్నూర్ సీఐ ప్రేమ్‌కుమార్, ఎస్సై, డాక్టర్లు ఆడే విఠల్, సంతోష్ పాల్గొన్నారు.




## ఈనెల 22న ఆదివాసీ విద్యార్థి సంఘం సమావేశం

సిరికొండ, ప్రభాతవార్త

ఆదివాసీ గ్రామాల సమస్యలు, హక్కుల పరిరక్షణ, విద్య, వైద్యం రవాణ అన్ని సమస్యలపై ఈనెల 22న సమావేశం ఉంటుందని ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సిడాం నాగోరావ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశం ఉదయం 12గంటలకు మహాలక్ష్మి దేవస్థానంలో ఉంటుందని పేర్కొన్నారు. గ్రామల వారీగా యువజన సంఘాల అధ్యక్షులు, యువకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో ప్రచార కార్యదర్శి రాయిసిడాం లక్ష్మణ్, కార్యదర్శి కుంరం జనార్ధన్, ఉపాధ్యక్షులు సిడాం దర్మ పాల్గొన్నారు.

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం

● టీజీఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజ్మీరా శ్యామ్ నాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ ప్రతి ఆరు నెలలకోసారి తప్పనిసరిగా రక్తాన్ని దానం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు. స్వాతంత్ర వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా ఖానాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం అనేది మరొకరి ప్రాణాన్ని దానం చేయడంతో సమానమన్నారు. అనంతరం వారికి రక్తదాన ప్రశంస పత్రాలను శ్యామ్ నాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.



## వసుధ ఫౌండేషన్ చేయూత: బీజీఆర్

జైనథ్, ప్రభాతవార్త

ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఓ వ్యక్తికి వసూధ ఫౌండేషన్ చేయూతను అందించింది. ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన సురేష్ అనే వ్యక్తి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న జైనథ్ పీఏసీఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, వసుధ ఫౌండేషన్ ప్రతినిధులు భూపతిరెడ్డి, గాయపడిన సురేష్‌కు పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు.



## కొవ్వొత్తులతో దళిత విద్యార్థుల నిరసన

ఆదిలాబాద్, ప్రభాతవార్త

దళిత విద్యార్థి ఇంద్ర మేగ్వాల్ హత్యను నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో దళిత గిరిజన విద్యార్థులు కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ రాజస్థాన్ జాలోర్ జిల్లాలో ఇంద్రా మెగ్వాల్ అనే విద్యార్థిని కుండలో ఉన్నా నీరు తాగడమే పాపం అని అక్కడ ఉన్న టీచర్లు కొట్టి చంపారన్నారు. దళితుల మీద దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యాచారాలు రోజుకు రోజుకు పెరుగుతూనే ఉన్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు పుల్లూరి ప్రణయ్‌కుమార్, రాహుల్, మడావి గణేష్ పాల్గొన్నారు.





## హైకోర్టు జడ్జిని సన్మానించిన ఎంపీపీ

బోథ్, ప్రభాతవార్త

హైకోర్టు జడ్జిగా ప్రమాణ స్వీకారం చేసిన జగ్గన్న శ్రీనివాసరావుని ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్ కుటుంబ సమేతంగా బుధవారం హైదరాబాద్ వారి స్వగృహంలో కలిసి ఆనందాన్ని పంచుకోవడం జరిగింది. అనంతరం వారిని సన్మానించి తనకు అత్యంత సన్నిహితులైన, మిత్రులు మరెన్నో ఉన్నత స్థాయికి చేరాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని ఎంపీపీ తెలిపారు.



## 24వ రోజుకు చేరిన దీక్షలు

బోథ్, ప్రభాతవార్త

మండలంలోని సోనాల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కొన్ని రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 24వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం స్థానిక మాల సంఘం సభ్యులు మద్దతు తెలిపారు. సంఘం సభ్యులు బత్తుల రమేశ్ మాట్లాడుతూ మండల సాధించే వరకు మాల సంఘం ఎల్లవేళలా తమ పూర్తి మద్దతు ఉంటుందని, అలాగే డాక్టర్ అంబేద్కర్ తన రాజ్యాంగంలో 3వ భాగంలో చిన్న రాష్ట్రాలు ఏర్పాడలని నాడు రాయడం వల్లనే నేడు తెలంగాణ సాధ్యమైందని పేర్కొన్నారు. వెంటనే సోనాల గ్రామాన్ని మండలం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాల సంఘం సభ్యులు మద్దేల మహేష్, మంచాల రాజేందర్, రాజారామ్, సంగపాల్, శేఖర్, మహేశ్, లస్మన్న తదితరులు పాల్గొన్నారు.

## చెమ్మాన్‌గూడలో వైద్య శిబిరం

సిరికొండ, ప్రభాతవార్త

మండలంలోని వాయిపేట్ గ్రామ పంచాయతీలోని చెమ్మాన్‌గూడ గ్రామంలో పిట్ట బొంగరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో నీరు వేడి చేసుకొని తాగాలని సూచించారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, వైద్య సిబ్బంది విజయ్, సుశీల ఉన్నారు.



# పేదలకు కుటుంబాలకు ఆసరాగా కేసీఆర్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

లోకేశ్వరం, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పెద్దపీఠ వేసి సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రోజున మండల నాయకులు, ఆసరా పెన్షన్ లబ్దిదారులతో కలిసి ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి ఇటీవల కొత్తగా 57 సంవత్సరాలు వయస్సు ఉన్న అర్హులకు మజూరైన పెన్షన్లు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా మండల సర్పంచ్‌లు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల వారీగా ఇప్పటి వరకు తాము చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో చేసిన అప్పులకు ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అలాగే అర్లి(కే) వంతెన శిథిలావస్థకు చేరవడంతో నిత్యవం వేల సంఖ్యలో ప్రయాణం చేసే మండల వాసులు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో పునర్నిర్మాణం గురించి పలుమార్లు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోవగా ప్రతిపక్షాల విమర్శకులకు తావిస్తోందని ఎలాగైనా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సర్పంచ్‌లు ఇక్కట్లను తొలగించేలా బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా కుల, మత, లింగ, వర్ణ,లింగ, బేధాలు లేకుండా అన్ని వర్గాల వారిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెరాస ప్రభుత్వమని స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా నూతనంగా పది లక్షల ఆసరా పెన్షన్లు మంజూరు కాగా మండల వ్యాప్తంగా 1251 మంజూరయ్యాయని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన 48 మందికి లబ్దిదారులకు మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు లోలం శ్యాంసుందర్, ఎంపిపి లలిత భోజన్న, వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, తెరాస మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, చిన్నారావు, మెండే శ్రీధర్, తుంగెన లక్ష్మనరావు, నాలం గంగాధర్, సుదర్శన్‌రెడ్డి, బండి ప్రశాంత్, దిగంబర్, ఎంపిడిఓ దేవేందర్‌రెడ్డి, ఆసరా పెన్షన్ లబ్దిదారులు, మండల పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





పర్యవేక్షిస్తున్న సర్పంచ్, పంచాయతీ ఈఓ

## పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ముథోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముథోల్‌లో ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. స్థానిక సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఈవో పవన్‌కుమార్ పారిశుధ్య పనులను పర్యవేక్షించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. మురికి కాలువలను శుభ్రం చేస్తూ ఎప్పటికప్పుడు చెత్తాచెదాన్ని తొలిగిస్తున్నారు. వర్షాకాలతో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దోమల నివారణ మందులు సైతం పిచికారి చేస్తున్నారు. వార్డుల వారిగా పారిశుధ్య కార్మికులు మురికి కాలువలను శుభ్రం చేస్తున్నారు. ప్రజలు చెత్తాచెదారాన్ని మురికి కాలువలో వేయొద్దని సూచించారు. ప్రతీ రోజు కాలనీలో వచ్చే చెత్త బండి లోకి వెయ్యాలన్నారు. స్వచ్ఛ ముథోల్‌కు ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు.

## ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

నేరడిగొండ, ప్రభాతవార్త

మండలంలోని కోర్టికల్ గ్రామంలోని మత్తుర తండాలో ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. వత్తుర తండాకు చెందిన రంజిత్ మొదటి భార్య చౌపాడే శ్యామ (40) అనే వివాహిత కొద్ది రోజుల నుంచి మతిస్థిమితం కోల్పోయింది. బుధవారం మధ్యాహ్నం సమయంలో గ్రామ సమీపంలోని ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈవిషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ఆస్పత్రికి తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## పాత పద్ధతిలోనే పని చేసే విధానాన్ని కల్పించాలి

నేరడిగొండ, ప్రభాతవార్త

పాత పద్ధతిలోనే పని చేసే విధానాన్ని కల్పించాలని బుధవారం నేరడిగొండ మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా కార్మికులు మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ బూతులలో ఫ్యాన్లు పెట్టించాని, డ్యూటీ విధానం మూడు రోజుల సిఫ్టింగ్ ఉండేది, ఇప్పుడు కొత్త విధానం పది ఓజుల సిఫ్టింగ్ ఉంచారన్నారు. ఈ విధానాన్ని మార్చాలని, పాత పద్ధతిలోనే పని చేయించాలని కోరారు. టాయిలెట్ రూమ్స్ శుభ్రంగా ఉంచడం లేదని, బోనుసులు ఇవ్వడం లేదని తెలిపారు. ఒక వేళ దురదృష్టవశాత్తు ప్లాజాలో పని చేసే కార్మికుడి యొక్క ఏ కార్మికుడైనను వారి ఇంట్లో ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే టోల్ ప్లాజా యూనియన్ చేరో రూ.300వేసుకొని ప్రమాదం జరిగిన ఇంట్లో ఆర్థిక సాయం చేసుకుంటారన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశం

## పశువులను ఢీకొట్టిన లారీ..

**టోల్ ప్లాజా వద్ద పట్టివేత**

నేరడిగొండ, ప్రభాతవార్త

ఢిల్లీ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ (హెచ్ఆర్ 55ఏకే 5594) లారీ బుధవారం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మన్నూర్ వద్ద ఏడు పశువులను ఢీకొట్టింది. ఈవిషయం తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్ దినేష్ వెంటనే పోలీసులు సమాచారం అందించి లారీని వెంబడించారు. నేరడిగొండ మండల సమీపంలోని టోల్‌ప్లాజా వద్ద లారీని పోలీసులు పట్టుకున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# నిర్మల్ వార్త



## యువకులు రక్తదానం చేయడం అభినందనీయం

ముథోల్,ప్రభాతవార్త

యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని ముథోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు భైంసా పట్టణంలోని ఏరియా హాస్పటల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రక్తదానమే మహాదానమని పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. యువకులతో పాటు ఏఎంసి చైర్మన్ కృష్ణ, పోలీసు సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశినాథ్, డిప్యూటి డీఎంహెచ్ఓ ఇద్రిస్, ఏఎంసి చైర్మన్ ఆసిఫ్, భైంసా పట్టణ, రూరల్ సీఐలు ప్రవీణ్, చంద్రశేఖర్, తెరాస పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్, ప్రధాన కార్యదర్శి తోట రాము, ఎస్ఐలు ఆసుపత్రి సిబ్బంది స్థానిక నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థి మృతికి కారణమైన చైల్‌సింగ్‌ను వెంటనే శిక్షించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

75వ స్వర్ణ వజ్రోత్సవాలు చేస్తున్న వేలనా ఇలా దళిత విద్యార్థిని కొట్టి చంపిన ఉపాధ్యాయుడికి కఠినంగా శిక్షించాలని మండల మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రేమేందర్ డిమాండ్ చేశారు. దళిత విద్యార్థి మృతికి కారణమైన చైల్‌సింగ్‌ను వెంటనే శిక్షించాలని తలమడుగు మండల కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్‌కు, ఏఎస్సై గంగాధర్‌కి మండల మాదిగ సంక్షేమ సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా మాదిగ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గొంటి ముక్కుల ప్రేమేందర్ మాట్లాడారు. కుల వివక్షతో ఆ విద్యార్థి నీళ్ల తాగాడని కారణంతో ఆ బాలుడిని చితకబాదిన ఉపాధ్యాయుడు చైల్‌సింగ్‌ను వెంటనే శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జువ్వక నర్సింగ్, మండల నాయకులు ఎల్పుల ఆశన్న, రాములు, శివమణి, అజయ్, శేఖర్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశం

మంచిర్యాల వార్త

# ఉపాధిహామీ పనులను పర్యవేక్షించిన అదనపు కలెక్టర్

సిర్పూర్(టి),ప్రభాతవార్త

సిర్పూర్ (టి) మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామ పంచాయతీలో జరిగిన ఉపాధిహామీ పనులను బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు జరకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా గ్రామంలో పర్యటించి పారిశుద్య పనులు సక్రమంగా చేయకపోవడంపై సంబంధితన గ్రామ సర్పంచ్ తుస్సె అర్చనపై



ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పరిశుధ్య పనులపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాలంల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామంలో పారిశుద్య చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.

# నేడు జిల్లా స్థాయి ప్రీడం కప్ ఆటల పోటీలు

**- క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు**

నస్పూర్, ప్రభాతవార్త

75 సంవత్సరాల స్వాతంత్ర్య వజ్రోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, సింగరేణి సంస్థ సహకారంతో నేడు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నస్పూర్ మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ తెలిపారు. జిల్లాలోని 18 మండలాల నుండి అండర్ 25 ఇయర్స్ బాలుర, బాలికల జట్లు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్ క్రీడలలో పోటీ పడనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని, క్రీడాకారులకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడల నిర్వహణకు మున్సిపల్, పోలీస్ శాఖ, సింగరేణి యాజమాన్యం సహకారంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభాకర్ తెలిపారు. అన్ని క్రీడా విభాగాల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి, మంచిర్యాల డిసిపి అఖిల్ మహాజన్, కోల్‌బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, శ్రీరాంపూర్ జియం సంజీవ రెడ్డి, జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు ఏ ౕ శ జ ం ౕ వ ) తా ం ౕ ని తెలిపారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, శ్రీరాంపూర్ సిఐ రాజు, ఎస్సై మానస, నస్పూర్ మున్సిపల్ ఛైర్మన్, సివిఎన్ రాజు, మేనేజర్ రమేష్, కబడ్డీ, అథ్లెటిక్ అసోసియేషన్‌ల సెక్రెటరీలు, మున్సిపల్, పోలీస్ శాఖ అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు



## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**- జడ్పీటిసి దుర్పతబాయి**

కెరమెరి,ప్రభాతవార్త

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జడ్పీటిసి దుర్పతబాయి, ఎంపిపి పెందూర్ మోతిరాం అన్నారు. వజ్రోత్సవ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థిని విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యాన్ని బయటికి తీసుకురావచ్చన్నారు. మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ అబ్దుల్ కలాం, కెరమెరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆడె ప్రకాష్, కేజిబివి ప్రత్యేకాధికారిని మీనా, వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రధానం చేస్తున్న జడ్పీటిసి



బాలకవికి ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

## జాగృతి ఆధ్వర్యంలో జిల్లా బాలకవులకు ఘన సన్మానం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా తెలంగాన సరస్వత పరిషత్ అబిడ్స్ హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాలకవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి బాల కవులు వివేక్, వెంకటేష్, వినయ్, అక్షయ్‌కుమార్‌లు పాల్గొని దేశభక్తిపై కవితలను వినిపించినట్లు తెలంగాణ జాగృతి కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు పర్షచంద్రశేఖర్ తెలిపారు. అనంతరం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి నేతృత్వంలో బాలకవులకు ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి సమ్మేళనం ఇంచార్జి గణపురం దేవేందర్, రంగారెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షురాలు అర్చన సేనాపతి మరియు జాగృతి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 19న అడ్మిషన్లు ప్రారంభం అవుతున్నట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కళాశాల ప్రాంగణంలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పదో తరగతి మార్కుల జాబితా, బోనోఫైడ్, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులతో హాజరై దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.



## లక్షెట్టిపేటలో న్యాయవాదుల విధుల బహిష్కరణ

లక్షెట్టిపేట,ప్రభాతవార్త

న్యాయవాదుల రక్షణకు, సంక్షోమంపై ప్రభుత్వాలు చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేస్తూ లక్షెట్టిపేటలోని మున్సిఫ్ కోర్టులో బుధవారం న్యాయవాదులు తమ కోర్టు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండలో న్యాయవాది విజయారెడ్డి హత్యను ఖండించారు. ఈ సందర్భంగా లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ మాట్లాడుతూ ములుగులో న్యాయవాది హత్యా సంఘటన మరువక ముందే మరో స్థాయివాది హత్యకు గురికావడంతో న్యావాదులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, భూమారెడ్డి, ప్రదీప్, పద్మ, ప్రకాశం, సత్తన్న, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే దొంగల బీభత్సం

లోకేశ్వరం, ప్రభాతవార్త

పట్టపగలే దొంగలు ఇల్లు గుల్ల చేసిన ఘటన పిప్రి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. లోకేశ్వరం మండల కేంద్రంలోని పిప్రి గ్రామానికి చెందిన మల్కి చంద్రకళ ఈనెల 16 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు ఇంటికి తాళం వేసి కూలీ పని నిమిత్తం వెళ్లి తిరిగి సాయంత్రం 6 గంటలకు తాళం తీసి లోపలికి వెళ్లజ్ల చూడగా బీరువా పగలగొట్టి అందులో ఉన్న 19 గ్రాముల బంగారు ఆభరణాలను, 7 వేల రూపాయల నగదును దోచుకెళ్లారు. ఇంటి వెనకాల ఉన్న తలుపులను బలంగా తోసేసి దొంగతానికి పాల్పొడినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ సాయి కుమార్ తెలిపారు.







రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, రక్తదానం చేస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వివరాలను అడిగి తెలుసుకుని వారితో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వారు మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. వజ్రోత్సవాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిందని, జిల్లాలోని యువతీ యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ప్రతీ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని అన్నారు. ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరిగే స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 110 మంది యువకులు హాజరై రక్తదానం చేశారని అన్నారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. అనంతరం కలెక్టర్ ఆయన సతీమణి కూడా రక్తదానం చేశారు. అనంతరం కలెక్టర్ దంపతులు ఆవయవదానాన్ని అంగీకరిస్తు పత్రాన్ని జిల్లా వైద్యాధికారికి అందించారు. ఈ సందర్భంగా అవయవదానం వల్ల పునర్జన్మ లభిస్తుందని, మరొకరికి జీవితం లభించే అవకాశం ఉన్నందున ఇందకు అంగీకరించిన కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆయన సతీమణి శ్రీజను పలువురు అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభాకర్‌రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ స్వామి, జడ్పిటిసి నాగేశ్వర్‌రావు, డాక్టర్లు నాగమణి, మహేష్, హర్షవర్ధన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తహీనత నిర్మూలనకు కృషిచేయాలి

*** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనయ యాదవ్‌రావు

జైనూర్, ప్రభాతవార్త

ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారం అందించి రక్తహీనత నిర్మూలనకు కృషిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఐసిడీఎస్ అంగన్‌వాడీ టీచర్లకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచి సెల్‌ఫోన్‌లు అందించడం జరిగిందన్నారు. ఐసీడీఎస్ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తున్నట్లు తెలిపారు. కేంద్రాలకు వస్తున్న చిన్నారులకు చదువుతో పాటు పౌష్టికాహారం అందించాలని, కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించి రక్తహీనత లోపం నివారణకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన న్యూట్రిషయన్ కిట్‌లను కిషోర బాలికలకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడిపిఓ ఇందిరమన, ఎంపీడీఓ ప్రభుదయ, మండల విద్యాధికారి నాగేంద్ర, సర్పంచ్ పారర్వతి లక్ష్మణ్, ఎంపిటిసి బిబినూర్, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**● బీజేపి నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు**

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

రెవెన్యూశాఖలో పనిచేస్తున్న వీఆర్ఏల డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిర్పూర్ నియోజకవర్గ బీజేపి పార్టీ నాయకుడు పాల్వాయి హరీష్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు డివిజన్ స్థాయి వీఆర్ఏల ధర్నాకు ఆయన మద్దతు పలికారు. ఈ సందర్భంగా పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరిస్తామని హామి ఇచ్చి పరిష్కరించడం లేదని విమర్శించారు. గత కొన్ని రోజులుగా వీఆర్ఏలు డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నప్పటికి స్పందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారి బికర్ణదాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం జిల్లా కో చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు సయ్యద్ అజ్గర్ అలీ, డివిజన్‌లోని విఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## దళిత విద్యార్థి హత్యకు పాల్పడ్డ ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి

**- సీఐటియూ మండల కన్వీనర్ ఆనంద్‌రావు**

కెరమెరి, ప్రభాతవార్త

రాజస్థాన్ రాష్ట్రంలో దళిత విద్యార్థిని దారుణంగా హత్య చేసిన ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని సీఐటియూ మండల కన్వీనర్ కుటికల ఆనంద్‌రావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భారత విద్యావ్యవస్థలో కుల మతాలకు తాము దళిత వ్యతిరేకులమని మరోసారి జురువైందని ఆరోపించారు. దళిత వర్గానికి చెందిన తొమ్మిదేళ్ల ఇంద్రమేగ్వాల్ అనే బాలుడు ఉన్నత కులాల ఉపాధ్యాయుల కోసం కేటాయించిన తాగుకుండలోని నీటిని తాగి నందుకు ఉపాధ్యాయుడు కొట్టడంతో మరణించాడన్నారు. ఈ ఘటన రాజస్థాన్ జాలోర్ జిల్లాలోని సరస్వతి విద్యామందిర్‌లో జరిగిందన్నారు. జూలై 20న ఈ ఘటన జరగగా విద్యార్థి మృతిచెందాడని అన్నారు. రాజస్థాన్‌లో జరిగిన సంఘటన కులత్వ అంటరాని తనానికి మరో ఉధాహరణ అన్నారు. మరణించిన విద్యార్థి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబాదాస్, రమేష్, నరేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ భరోసా

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

నిరుపేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక భరోసా లాంటిందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్‌ఫండ్ కింద చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని గుర్తుచేశారు. దీనిలో భాగంగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఇద్దరు లబ్దిదారులకు 55 వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యకర సమాజం

**- జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బలవర్ధకమైన పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అన్నారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని శ్వేత హోటల్‌లో కోవే, హాండ్స్ ఇన్ హాస్పిటాలిటీ చెఫ్ అసోసియేషన్ సంయుక్తంగా మేరా స్వాద్ మేరా స్వస్త్ అనే అంశంపై మహిళలకు వంటల పోటీని ప్రారంభించి మాట్లాడారు. నేటి తరం జంక్‌ఫుడ్‌కు అలవాటు పడకుండా బలవర్ధకమైన ఆహారం తీసుకునేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామీణ మహిళలను ఆహార పారిశ్రామికవేత్తలుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుని మహిళలకు వంటల పోటీ నిర్వహించడం కోసం కోవే, హాండ్స్ ఇన్ హాస్పిటాలిటీ చెఫ్ అసోసియేషన్ చేస్తున్న కృషిని కొనియాడారు. గ్రామీణ మహిళల్లో అద్భుతమైన ప్రతిభను వెలికి తీసి పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రోత్సహించాలన్నారు. మహిళలు దళితబంధు పథకం కింద అనేక యూనిట్లను పెట్టుకున్నారని, వారికి కోవే సంస్థ శిక్షణనిచ్చి ప్రోత్సహించాలన్నారు. కోవే సంస్థ బాధ్యులు, నిర్వాహకులు సంధ్యారెడ్డి




మాట్లాడుతూ ఈ పోటీల్లోని ఎనిమిది మంది విజేతలు అక్టోబర్ 16న హైద్రాబాద్‌లో జరిగే తుది పోటీలో ఇతర నగర విజేతలతో పోటీ పడనున్నారని తెలిపారు. అనంతరం విజేతలుగా నిలిచిన శ్రీదేవి, జి.శైలజ, స్వప్న, 5 కన్సోలేషన్ బహుతులను కలెక్టర్ కర్ణన్ అందజేశారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి : కలెక్టర్ ఆర్వి కర్ణన్





**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని, విధ్యార్థి దశ నుంచే చదువుతో పాటు ఆటల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో మండల స్థాయిలో నిర్వహిస్తున్న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించారు. పిల్లలు మొబైల్ గేమ్‌లను కాకుండా శారీరక శ్రమను కలిగించే క్రీడలను మైదానాల్లో ఆడాలన్నారు. ఆటల ద్వారా చదువులో కూడా మంచి ప్రతిభను కనబరుస్తారన్నారు. అనంతరం కలెక్టర్ ఆర్వి కర్ణన్‌తో పాటు అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ లు వాలీబాల్, కబడ్డీ , ఖోఖో ఆటలను ప్రారంబించారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజవీర్, జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలతరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్‌రావు, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ వెంకట రాంబాబు, టిఎన్జీవో యూనియన్ ప్రెసిడెంట్ మారం జగదీశ్వర్, సెక్రటరీ దారం శ్రీనివాస్, క్రీడా ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులున్నారు.

# అన్ని దానాలలో కెళ్లా రక్తదానం మిన్న

**- రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి - జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**

**సిరిసిల్లక్రైమ్, ప్రభాతవార్త:** అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మిన్నా అని జిల్లా ఎస్ప్ి రాహుల్ హెగ్డే అన్నారు. బుధవారం రోజున స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని జిల్లా ఆసుపత్రి వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సిరిసిల్లలో మిషన్ భగీరథ ఉద్యోగులు 47 మంది, పోలీసుశాఖకు చెందిన 25 మంది సహా 80 మంది రక్తదానం చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ రాహుల్ హెగ్డేలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన రక్తుదదాన శిబిరంకు మంచి స్పందన లభించిందన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు



కాపాడాలని అన్నారు. అనంతరం రక్తదాతలకు అతిథులు పండ్లు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంకు కృషిచేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్‌రావు, నోడల్ అధికారి శ్రీనివాస్‌లను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# 21న పకడ్బందీగా హరితహారం నిర్వహణ

**- రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర అటవీ శాఖ



మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల నిర్వహణపై అటవీ శాఖ స్పెషల్ సిఎస్ శాంత కుమారితో కలిసి అన్ని జిల్లా కలెక్టర్‌లతో ఆయన బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆగస్టు 21న రాష్ట్ర వ్యాప్తంగా హరితహారం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో మొక్కలు నాటాలని, అవసరమైన మేర మొక్కలు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంచుకోవాలని, గ్రామ పంచాయతీలో నాటిన మొక్కల సంరక్షణ కోసం ఉపాధి హామీ పథకం కింద పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 2.5లక్షల మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని, పెద్దపల్లిలోని ట్యాంక్ బండ్ వద్ద ఉదయం ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం ప్రారంభిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులున్నారు.

# రక్తదాతలు ప్రాణదాతలతో సమానం

**- జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ**



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** ఆపత్కాల సమయంలో రక్తం అవసరమయ్యేవారికి రక్తాన్ని అందించే వారు ప్రాణదాతలతో సమానమని జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ అన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ్ ది లైఫ్ ఫౌండేషన్, రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్, సిపి సత్యనారాయణలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఆగస్టు 8 నుంచి 22వ తేదీ వరకు ప్రతి రోజు ఒక ప్రత్యేక కార్యక్రమం రూపంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆర్వి కర్ణన్, సిపి సత్యనారాయణ, డిఎంహెచ్‌వో డాక్టర్ జువేరియా, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రత్నమాల, ఆర్ఎంవో డాక్టర్ జ్యోతి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వరరావు, ఆసుపత్రి డాక్టర్లు తదితరులున్నారు.

# రక్తదాతలు ప్రాణదాలతో సమానం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆరోగ్యకరంగా ఉన్నవారు రక్తదానం చేయాలని, ఆపత్కాల సమయంలో రక్తం అవసరమయ్యే వారి కొరకు రక్తాన్ని అందించే వారు ప్రాణదాలతో సమానమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ప్రతీ నియోజక వర్గ పరిధిలో 75 మంది రక్తదాతలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నా మని, ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రక్తం సేకరిస్తున్నామని, అదనంగా వస్తున్న వారి నుంచి ప్రతిజ్ఞ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# జిల్లా జైలులో రక్తదాన కార్యక్రమం




**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా కరీంనగర్ జిల్లా జైలులో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జైలు సిబ్బంది రక్తదానం చేశారు. ముఖ్య అతిథులుగా కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జి.సునీత హాజరై మాట్లాడారు. రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి జి.సమ్మయ్య, జిల్లా సబ్ జైళ్ల అధికారి కె.శ్రీనివాస్, జైలు వైద్య అధికారి జి.రమేష్, జైలర్ బి.రమేష్, డిప్యూటీ జైలర్లు ఎ.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.సుధాకర్‌రెడ్డి, ఎల్.రమేష్, గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.